# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 3, సెప్టెంబర్ 2023 16 పేజీలు


## పటిష్టమైన తుది ఓటరు జాబితాను రూపొందించాలి



2వ పేజీలో...

జగిత్యాల జిల్లాలో విభేదాలతో బిజెపి పార్టీకి తీవ్రనష్టం

నాయకుల మధ్య సమన్వయం కుదిర్చేది ఎవరు..?

కార్యకర్తలు బలంగా ఉన్నా వినియోగించుకోలేని వైనం

ఇతర పార్టీల వైపు మొగ్గుతున్న కార్యకర్తలు

రోజు రోజుకూ బలహీనపడుతున్న భారతీయ జనతా పార్టీ

# బిజెపిలో వర్గ విభేదాలు

2లో..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ భారత దేశంలో పార్టీ బలోపేతానికి సీనియర్ బిజెపి నాయకులు ఎంతో కృషి చేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రాలలో అధికారం చేపట్టాలని ఘాటుగా చెప్పుతున్నారు. కాని జగిత్యాల జిల్లాలో మాత్రం నాయకుల మధ్య సమన్వయ లోపంతో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చేపడుతున్న సంక్షేమ పథకాలు, దేశాభివృద్ధి, ప్రపంచ దేశాలలో భారత దేశ స్థానం రోజురోజుకూ పెరుగుతుండడంతో యువకులు బిజెపికి పార్టీకి అకర్షితులు అవుతున్న విషయం తెలిసిందే.

# పోలింగ్ కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలి

సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరిని నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష







2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలింగ్ కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత, ఆర్డీవో నరసింహమూర్తి, స్వీప్ నోడల్ ఆఫీసర్ లక్ష్మినారాయణలతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

## వీడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

# దీప్తి హత్య కేసు

దీప్తి హత్యకేసులో చందన, ఆమె ప్రియుడు ఉమర్ హంతకులు

ఐదుగురిపై కేసు నమోదు

70 తులాల బంగారం, రూ. 1.20 లక్షలు నగదు స్వాధీనం

నింధితులను రిమాండ్‌కు తరలింపు

జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

2లో...



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దీప్తి హత్యకేసులో చందన,ఆమె ప్రియుడు ఉమర్ హంతకులని, ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్లలో కలకలం రేపిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దీప్తి హత్యకేసును పోలీసులు ఐదు రోజుల్లోనే చేధించడంతో ఎస్పీ భాస్కర్ పోలీసులను అభినందించారు.

## రికరింగ్ డిపాజిట్ పేరుతో జనాలను మోసం చేస్తున్న వ్యక్తుల అరెస్టు



16లో...

1600 లమంది ఖాతాదారుల నుండి రూ. మూడు కోట్లు వసూలు

కారు పాస్‌బుక్కులు, మొబైల్ ఫోన్‌లు, రిజిష్టర్‌లు స్వాధీనం

మీడియా సమావేశంలో వెల్లడించిన జిల్లా ఎస్పీ

**వేములవాడ ప్రభాతవార్త:** ఉజ్వాల ఫైనాన్స్ పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వేములవాడ పటటణ పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

# పోలింగ్ కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలి

మొదటి పేజి తురువాయి..

రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలు,క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు,అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు,నూతన ఓటర్లనమోదు,ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి,జనాబా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచలను చేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో ఎన్నికలకు సంబంధించిన పలు సూచనలు చేస్తూ రెండవ ఓటర్ సవరణలో భాగంగా హౌస్ టు హౌస్ సర్వే వేగవంతం చేయాలని,ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలిసే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ రానున్న సమయంలో తప్పనిసరిగా ఓటు వేయండి,ఓటర్ జాబితాలో చేరండి,లేని పక్షంలో ఫామ్-6,7,8 ద్వారా ధరఖాస్తు చేసుకునే విధంగా చూడాలన్నారు.100 శాతం ఎస్టీ జనాభా గల పోలీస్ స్టేషన్స్,అలాగే పురాతన పోలింగ్ స్టేషన్స్ గుర్తించాలన్నారు.ఫామ్ 6,8 ప్రింటింగ్ చేయించి డిస్ట్రిబ్యూషన్



ఓటరుకు చేరేవరకు చర్యలు తీసుకోవాలన్నారు.సమయం చాలా విలువైందని ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటిస్తూ ఎన్నికలకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్,అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత,జగిత్యాల,కోరుట్ల ఆర్డీవోలు పాల్గొన్నారు.

# పటిష్టమైన తుది ఓటరు జాబితాను రూపొందించాలి





మొదటి పేజి తురువాయి..

**- జిల్లా కలెక్టర్ డాక్టబ్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాల ద్వారా పటిష్టమైన తుది ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రం కట్టరాంపూర్‌లోని కాకతీయ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపెయిన్‌కు కరీంనగర్ ఆర్డిఓ, తహసిల్దార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన ఓటరు జాబితాను ప్రచురించగా, జిల్లాలో సవరణలు లేని తుది ఓటరు జాబితాను రూపొందించడానికి నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్‌ల ద్వారా ఓటరు జాబితాలో ఫోటోలు సరిగా రానివాటిని సరిచేయడం, మరో పోలింగ్ కేంద్రానికి బదిలీ, తప్పుల సవరణలను చేసుకోవడం గురించి బిఎల్ఓలు ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలోని 293, 294, 295, 296 పోలింగ్ కేంద్రాలలో 18 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల ఓటర్ల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో జాబితా నుండి తప్పిపోయిన ఓటర్లను గుర్తించి తిరిగి నమోదు చేయించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, తహసిల్దార్ నరేందర్, ఆర్ఐ, బిఎల్ఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# వీడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దీప్తి హత్య కేసు

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఎస్పీ ఎగ్గడి భాస్కర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో నివాసముంటున్న శ్రీనివాస్ రెడ్డి ఆంధ్ర ప్రాంతం నుండి 20 సంవత్సరాల క్రితం వచ్చి వ్యాపారం చేసుకుంటున్నాడు.శ్రీనివాస్‌రెడ్డికి బంక దీప్తి,బంక చందన కూతుర్లు ఉన్నారన్నారు.బంక చందన 2019లో హైదరాబాద్‌లో ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ జాయిన్ అయ్యారు.రెండేళ్ల తర్వాత డిటెయిన్ అయ్యారు.అదే కాలేజిలో చదివిన హైదరబాద్‌కు చెందిన ఉమర్ షేక్ సుల్తాన్ చందనకు పరిచమయ్యారు.పరిచయం ప్రేమగా మారి పెళ్లి చేసుకుందామనుకున్నారు.గత నెల 19న ఉమర్ కోరుట్ల వచ్చి బంక చందనతో పెళ్లి విషయం మాట్లాడారు.ఇద్దరం లైఫ్‌లో సెటిల్ కాలేదు.పెళ్లి చేసుకోవాలంటే డబ్బులు కావాలని ఉమర్ చెప్పి హైదరాబోద్ వెళ్లిపోయాడు అన్నారు.ఆ తరువాత ఉమర్‌కు కాల్ చేసి చందన ఇంట్లో ఎవరూ లేరూ మా అమ్మనాన్న ఆంధ్రలో శుభకార్యానికి వెళ్లారు నేను మా అక్క మాత్రమే ఉన్నాం,కోరుట్ల రావాలని చెప్పింది..దీంతో ఉమర్ గత నెల 28వ తేది ఉదయం కోరుట్ల చేరుకున్నాడు.పథకం ప్రకారం చందన దీప్తికోసం వోడ్కా,బ్రీజర్ తెప్పించింది.సోమవారం రాత్రి తండ్రి శ్రీనివాస్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడిన తర్వాత అక్కతో కలిసి వోడ్కా తాగి పడుకుంది.దీప్తి నిద్రలోకి జారుకున్న తర్వాత ఉమర్‌కు ఫోన్ చేయడంతో ఇంటికి వచ్చాడు.చందన, ఉమర్ కలిసి ఇంట్లో బీరువాలో ఉన్న నగదు,బంగారం తీస్తుండగా దీప్తి చూసి కేకలు వేసింది.దీప్తి మెడకు చున్నీ చుట్టి వెనక్కి లాగారు.అయినా అరుస్తుండటంతో ఉమర్,చందన గట్టిగా పట్టుకొని దీప్తి ముఖానికి చున్నీ చుట్టి,మూతి,ముక్కుకు ప్లాస్టర్ వేశారు.10 నిమిషాల తర్వాత ఆమెలో చలనం లేదు.ఆ తర్వాత ఇంట్లో ఉన్న రూ.1.20 లక్షలు నగదు,70 తులాల బంగారం తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయారు.వెళ్లిపోయే ముందు మూతికి చుట్టిన ప్లాస్టర్ తీసేసి సహజ మరణంగా చిత్రీకరించారు.ఆ తర్వాత హైదరాబాద్ వెళ్లిపోయారు.హైదరాబాద్‌లో ఉమర్ స్వంత ఇంటికి వెళ్లారు.అక్కడి నుండి నాగ్‌పూర్ వెళ్లి స్థిరపడేందుకు బయల్దేరారన్నారు.ఈ ప్రేమ వ్యవహారం ఉమర్ తల్లిదండ్రుల,మిత్రలకు తెలుసు,కానీ అమ్మాయి చందన తల్లి తండ్రులకు తెలియదు అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఆర్మూర్ రోడ్డులోని బాల్కొండ రూట్‌లో వెళుతున్నట్లు



సమాచారం మేరకు శనివారం ఉదయం నిందితులను అరెస్టు చేసి విచారించామన్నారు.ఈ కేసులో ఎ1 చందన,ఎ2 ఉమర్ షేక్ సుల్తాన్(అడ్డగుట్ట ప్రగతిభవన్,హైదరాబాద్),అతని తల్లి సయ్యద్ అలియా,షేక్ అసియా ఫాతిమా,హఫీజ్‌ను అరెస్టుచేశాం అన్నారు.నిందితుల నుంచి నగదు,బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు.కోరుట్ల డిఎస్‌పి రవీంధర్ రెడ్డి ఆధ్వర్యంలో 5పోలీస్ టీంలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో హత్య కేసును త్వరగా చేధించామని ఎస్పీ పేర్కొన్నారు.కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ భాస్కర్ అభినందించారు.ఈ సమావేశంలో కోరుట్ల డిఎస్పీ రవీంధర్‌రెడ్డి,సిఐ ప్రవీణ్‌కుమార్, కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ ఎస్సైలు కిరణ్,చిరంజీవి,కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



## ఓటరు దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన వెంటనే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ఎన్నికల కమీషన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రెండవ ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చే దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఫిజికల్‌గా వచ్చే ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, దరఖాస్తులను సంబంధి తహశీల్దార్‌లు, బూత్ స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు కేటాయిస్తూ మూడు రోజులలో క్షేత్ర స్థాయి విచారణ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరుగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణ శ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులోత జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ సమయంలో గట్టి నిఘా ఏర్పాటు చేయాల్సి అవసరం ఉందని, గత ఎన్నికల సమయంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల జాబితా సమర్పించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని అన్నారు. సమావేశంలో ఆర్డీఓలు మధుమోహన్, వి.హనుమ నాయక్, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, తహశీల్దార్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బిజెపిలో వర్గ విభేదాలు

మొదటి పేజి తురువాయి..

రాష్టంలో అధినాయకత్వం వచ్చే అసెంబ్లి ఎన్నికలలో రాష్టంలో 90 స్థానాలు గెలిచే ధిశగా కార్యచరణలు రూపోందిస్తు ముందుకు సాగుతున్నారు. కాగా పార్టీ భలోపేతానికి, విజయాలకు అనేక అవకాశాలు ఉన్నాయని ముందుకు పోవాలని ప్రతి సమావేశంలో పేర్కోంటున్న విషయం తెలిసిందే. కాగా ఇలాంటి అవకాశాలను వినియోగించుకోని జిల్లాలో బిజెపి భలోపేతానికి కృషి చేయాల్సిందిపోయి నాయకుల మద్య వర్గపోరు, ఈ పోరుతో రెండ క్యాడర్ నాయకులు ఎవరి వైపు ఉండాలి, ఎవరికి మద్దతు ఇవ్వాలి,ఎవరి తోని పనిచేయాలి, హై కమాండ్ దర్నా, రాస్తారోకో, నిరసనలు, కలెక్టర్, అర్డిఓ, తహశీల్ధార్‌లకు వినతి పత్రాలు ఇవ్వాలని అదేశాలు వస్తే ఎవర్గం పైపు ఉండి కార్యక్రమాలలో పాల్గోనాలని మీమాంసలో ఉండి అయా కార్యక్రమాలలో పాల్గొనకుండానే ఉంటు కాలం వెల్లదీస్తున్నారు. దీంతో బిజెపి పార్టీ వేనుక బడి పోతుందని పలువురు పేర్కోటున్నారు. కాగా జిల్లా కోందరు ఉత్సహ వంతులు బిజెపి టికెట్ అశిస్తూ పార్టీలో చేరినప్పటికి పార్టీ అధిష్టానం మాత్రం ఎలాంటి టికెట్ విషయమై ఇప్పటికి హామీలు ఇవ్వడం లేదు. కానీ బిజెపి పార్టీలో చేరుతున్న వారు మొదటఉత్సహంగానే చేరుతున్నటికి పార్టీలోకి వచ్చాకా ఈ వర్గ విభేధాలతో సతమత మవుతున్నట్లు సమాచారం.

**సీనియర్లను విస్మరించడంతోనే జిల్లాలో మొదలైనం విభేదాలు..:** జగిత్యాల జిల్లాలో గత 20 నుండి 30 సంవత్సరాలుగా బిజెపి పార్టీ భలోపేతానకి కృషి చేసిన పలువురిని విస్మరించడంతోనే జిల్లాలో వర్గ విభేదాలు మొదలైపట్లు సమాచారం. దీంతో గత కోన్ని సంవత్సరాలనుండి పార్టీలో నాయకుల మద్య సమన్వ లోపం ఎక్కువ పేరిగింది. దీంతో జిల్లాలో పార్టీ లో నిరుత్సహం మొదలు కాగా కార్యకర్తలలో ఉత్సహం తగ్గిందని పలువురు వాపోతున్నారు.

**పార్టీలో కొత్త వాల్లు చేరుతున్న మారని పరిస్థితులు..** బిజెపి లో కొత్తవారు చేరుతున్నప్పటికి మొదటి నుండి ఉన్న వర్గ పోరు, వర్గ విబేదాలతో ఉన్న నాయకులను ఎలా కలుపుక పోయోది అనే మీమాంసలో ఉంటు, ఎవరి దగ్గరకు వెల్లితే ఎలా ఉంటుందో అదిష్టానానికి ఎలాంటి సంకేతాలు వెలుతాయో నని భయంభయంగా ఎవరి దగ్గరకు వెళ్లక సీనియర్లను, అందరిని కలుపుకోని పోలేక పోవడంతో జిల్లాలో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుంది.

**కొందరు నాయకుల అలక..:** జిల్లాలో నామినేటెడ్ పదవులు ఇచ్చారని అపదవులు న్యాయ భద్దంగా ఇవ్వలేదని సీనియర్లను గుర్తించలేదని అదిష్టానం సీనియర్లను గుర్తించక పోవడం పని చేసిన వారికి గుర్తింపు లేదని సీనియర్లకు అన్యాయం జరిగిందని ఇప్పటికి కొందరుసీనియర్‌నాయకులు వాపోతున్నారు.

**సీనియర్లను గుర్తించి సమన్వయపరుచాలి..:** ఇప్పటికైన బిజెపి అధిష్టానం జగిత్యాల జిల్లాలోని బిజెపి సినియర్ నాయకులను గుర్తించి, వారి వారి మద్య ఉన్న భేదాభిప్రాయాలను తెలుసుకోని సమన్వయం చేసి వర్గపోరు లేకుండా చేయాలని పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

**జిల్లాలో ఉత్సహంగా ఉన్న కార్యకర్తలు ..** జగిత్యాల జిల్లాలో బిజెపి కార్యకర్తలు మాత్రం ఎంతో ఉత్సహంగా ఉన్నారు. రాయికల్ మండలంతో పాటు, జగిత్యాల టౌన్, కోరుట్ల ప్రాంతాలలో బిజెపి ఎంతో భలంగా ఉన్నదని చెప్పవచ్చు. కాని ఇప్పటికైన జగిత్యాల జిల్లాలో ఉన్న వర్గపోరు, వర్గ విభేదాలు సమసి పోవాలంటే నిజామాబాద్ ఎంపి అర్వవింద్‌తో పాటు, రాష్ట్ర స్థాయి, అధినాయకత్వం, పత్యే దృష్టి పెట్టి మండలాల వారిగా సీనియర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారిలో ఉన్న సమస్యలు, బేదాభి ప్రాయాలు, విభేదాలను గుర్తించి, కోత్తగా చేరిన వారి సమస్యలు తెలుసుకోని అందరి మద్యన ఐఖ్యతకు కృషి చేయాల్సి ఉంటుంది. దీంతో జగిత్యాల జిల్లాలో బిజెపి భలోపేతం కావడంతో పాటు కార్యకర్తలు ఉత్సహంతో పనిచేయడంతో గ్రామగ్రామాన గడప గడపకు బిజెపి నినాదం వెల్లుతుందని పలువురు పేర్కొంటున్నారు.

# తెలంగాణ అభివృద్ధి ప్రదాత సిఎం కెసిఆర్

**- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్ చేరికలు**

**- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**

ముత్తారం, ప్రభాతవార్త.



ప్రత్యేక రాష్ట్ర సాధన జరిగిన 9 ఏళ్ల కాలంలోనే గతంలో జరగనంత అభివృద్ధి చేసి చూపిన తెలంగాణ అభివృద్ధి ప్రదాత సిఎం కెసిఆర్ పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన 40 మంది కాంగ్రెస్ కార్యక ర్తలు, నాయకులు పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో మంథనిలోని రాజగృహాలో శనివారం బిఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, మాట్లాడారు. బిఆర్ఎస్ పాలనతోనే అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అందరికీ అమోద యోగ్యంగా ఉన్నాయని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో రత్న గట్టయ్య, గొడిశెల ఆనందం, గొడిశెల శంకర్, కదారి గట్టయ్య,మాదాసి రమేష్, మద్దెల మొగిలి, సుంకిత రమేష్, బొమెకెల్లి ప్రభాకర్, మొగిలి, భూపల్లి శశిధర్, భూపల్లి అజిత్,మన్నాల సంతోష్, శనిగరపు శ్రీమాన్‌తోపాటు మొత్తం 40 మంది ఉన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుధాటి రవీందర్ రావు, వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, నాయకులు గట్టు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మతి రమేష్, కన్నూరి ఓదెలు, దుబాసి శ్రీనివాస్, ఖమ్మంపల్లి ఎంపిటిసి అల్లం తిరుపతి తదితరులున్నారు.

## గొడవలు వద్దు.. రాజీ మార్గమే రాజ మార్గం

**- మల్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్**

మల్యాల, ప్రభాత వార్త:



వివిధ సందర్భాలు, సంఘటనలలో ఇతర ఫిర్యాదులపై పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు అయిన వారు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీపడి కేసులను పరిష్కరించు కునేందుకు సువర్ణ అవకాశం న్యాయ సేవ అధికార సంస్థ కల్పిస్తుందని మల్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. శనివారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ..... పలు సంఘటనలు సందర్భాల్లో అనుకోకుండా ఆవేశంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వారు కేసులు పాలైన వారు కేసు నమోదు అయిన అనంతరం కోర్టు చుట్టూ తిరుగుతున్న వారందరి కోసం నేషనల్ లోక్ అదాలత్ లో ఇరు పక్షాలు రాజీపడి కేసును క్లోజ్ చేసుకునే అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 1 నుండి 9 వరకు లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. వివాదాలను పెంచుకుంటే జీవితాంతం అలాగే ఉండిపోతామని, ఒక వేళ గొడవలు వద్దు..... రాజీ పడడమే మేలని నిర్ణయిస్తే ఇరువైపులా సమస్యలను తొలగించి వారికి లోక్ అదాలత్ అండగా నిలస్తుందని అన్నారు. ముఖ్యంగా యాక్సిడెంట్ కేసులు, కొట్లాడుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ సంబంధానికి సంబంధించిన కేసులు చిన్న చిన్న దొంగతనం కేసులు ఇతర రాజీపడే అవకాశం కలిగిన కేసులు అన్నింటిని క్లోజ్ చేసుకోవచ్చని, ఈ అవకాశం కలిగిన కేసులు అన్నింటిని నేషనల్ లోక్ అదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని కేసును క్లోజ్ చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని మల్యాల పోలీస్ సర్కిల్ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల పల్లి మండలాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలని మల్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ కోరారు. ఇతర వివరాలకు ఆయా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లేదా సిఐ సంప్రదించాలని కోరారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



18 సంవత్సరాల నిండిన యువతీ,యువకులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ స్వర్ణ అన్నారు. శనివారం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.బిఎల్‌వో లకు పలు సూచనలు చేశారు.మండలంలో 53 మంది యువతీ,యువకులు నూతన ఓటు హక్కును నమోదు చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక ఓటర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బొమ్మల గుడిలో యాగశాల నిత్య అన్నదాన భవన్ కు దర్వాజ ముహుర్తం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, శివాలయం బొమ్మలగుడిలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న నిత్యాన్న దాన సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయ ట్రస్టీలైన కొండూరు వారి సహాయ సహకారాలతో మహలక్ష్మి ఐరన్ అండ్ హార్డ్‌వేర్ యజమానులైన రామడుగు సునీత రవీందర్ సౌజన్యంతో నిర్మించుచున్న యాగశాల అన్న ప్రసాద భవన్ కు దర్వాజ ఎత్తు ముహుర్తం కార్యక్రమం ఆలయ పూజారి అయిన మండల వేణుగోపాల్ శర్మచే పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## బహుజన్ సమాజ్ పార్టీని రాబోయే ఎన్నికల్లో గెలిపించండి

**- పెద్దపల్లి నియోజకవర్గం బిఎస్పి ఇన్చార్జి దాసరి ఉష**

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చాక బహుజనులకు విద్యా వైద్యం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని బహుజన్ సమాజ్ పార్టీ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉషా అన్నారు. శనివారం ఎలిగేడు మండలం నారాయణపల్లె గ్రామాంలో మన ఊరు మన ఉష అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్‌పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంపెల్లి బాబు మాట్లాడుతూ బహుజన్ల ఓట్లతో గెలిచిన నాయకులు అభివృద్ధిని మరిచి మరిచి అఇనీతికి పాల్పడుతూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని మళ్లీ ఏవి ఉద్దరిస్తారని ఓట్లు అడగడానికి వస్తున్నారని విమర్శంచారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్‌పటేల్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,కోశాధికారి ఎండి రియాజ్,ఎలిగేడు మండల అధ్యక్షులు మారం సతీష్‌యాదవ్,ఉపాధ్యక్షులు బాసంపల్లి నాగేష్,కోశాధికారి దుర్గం శంకర్,ఎలిగేడు మండల మహిళ్యా కన్వీనర్ భూస శారధ,మండల నాయకులు అల్లి రమేష్,పుర్రెల్ల నరేష్‌గౌడ్,కంపల్లి ప్రసాద్,స్థానికులు రాజేశం గౌడ్,గజ్జల అఖిల్,ప్రశాంత్,మహేందర్,బివిఫ్ టీం అసెంబ్లీ కన్వీనర్ ఇరుగురాళ్ల సాగర్,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,బివిఎఫ్ ఈం తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌కు గురై గొర్రె మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో ముప్పిడి కొంరయ్యకు చెందిన గొర్రె ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌కు గురై శనివారం మృతి చెందింది. కొంరయ్య గొర్రెలను మేతకు తీసుకువెళ్లగా ఎస్ఎస్ 22 ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో మృతి చెందింది. దాదాపు గొర్రె విలువ రూ.25 వేలు ఉంటుందని బాధితుడు కొంరయ్య పేర్కొన్నాడు.

## పిడుగు పాటుకు మహిళ మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన అప్పల కొమరమ్మ 70 పిడుగు పడి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. శనివారం చొప్పదండి శివారులోని పత్తి చేను కలుపు తీయడానికి వెళ్ళగా చలిపిడుగు పడి మృతి చెందింది అన్నారు. చొప్పదండి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భవనంపై నుండి పడి వ్యక్తి మృతి

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీరామకాలనీలో శనివారం ఇంటి నిర్మాణానికి నీళ్లు పడుతున్న క్రమంలో అదుపుతపి ్ప కిందపడి ఎడ్ల శంకరయ్య (50) అక్కడిక్కడే మృతిచెందాడని ఎస్సై కిరణ్ తెలిపారు. పట్టణంలోని పోచమ్మ వాడ కుచెందిన ఎడ్ల శంకరయ్య శ్రీరామకాలనిలో రాళ్లబండి దామోదర్ ఇంటి నిర్మాణానికి నీళ్లు కొడుతుండగా ఈ ప్రమాదం జరిగింది.కాగా మృతుని బార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర య్యప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సారంగాపూర్‌లో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్వంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వైయస్సా ర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్రా రాంచందర్‌రెడ్డి,పార్టీ కార్యకర్తలు ఏలేటి ఆనంద్‌రెడ్డి,లక్ష్మారెడ్డి,గడ్డం మహిపాల్‌రెడ్డి,గోపు శ్రీధర్,హరీష్,లవన్,పిట్టల శేఖర్,మేడిపల్లి రమణరెడ్డి,ముత్తునూరి సతీష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కారా ్యయంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు మాట్లాడుతూ ప్రజలు, రైతుల హృదయాల్లో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడు వైఎస్సార్‌యని కొనియాడారు. ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు వారి పనితనంతో యావత్ భారతదేశం చూపు తన వైపు చూసేలా చేశారన్నారు. జనం కష్ట సుఖాలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్రలో ప్రజల, రైతుల కష్టాలు చూసి చలించిపోయాడరన్నారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఎంతో నిజాయితీగా, నిబద్ధతతో కృషి చేసిన గొప్ప వ్యక్తి వైఎస్సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నయీం, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, నాయకులు ముజిబిదత్, నజిమొద్దీన్, లక్ష్మీనారాయణ, విజయ్, శశి తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, నాయకులు పులి హరిప్రసాద్, కల్లెడ గంగాధర్, లింగాగౌడ్, తిరుపతిరెడ్డి, సత్యనారాయణ, అర్జున్‌గౌడ్, పంబాల శంకర్, గంగాధర్, మొయినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## బాధిత కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఏకీన్‌పూర్ రోడ్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రాస భూమయ్య, మాజీ సర్పంచ్ శంకర్‌రెడ్డికి ఇటీవల గుండె ఆపరేషన్ కాగా, ఉయ్యాల శ్రీనివాస్ భార్య ఇటీవల ఆత్మహత్య చేసుకోగా, గుమ్మెర్ల అశోక్ తండ్రి అనారోగ్యంతో, ముత్యాల రాజేందర్ తల్లి అనారోగ ్యంతో మృతి చెందగా, పసుల కృష్ణప్రసాద్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు బన్న రాజేశం, మాజీ సర్పంచ్ ఉరుమడ్ల వెంకటే, జాగిలం భాస్కర్, మ్యాదరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై ప్రత్యేక క్యాంపెయిన్

కోరుట్ల, ప్రభాతవార్త



ఓటర్ల జాబితా రెండవ ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2, 3వ తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్, తహశీల్దార్ ఇట్యాల కిషన్‌లు అన్నారు. క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక గడి స్కూల్‌తో పాటూ మండలంలోని కల్లూర్, అయిలాపూర్ గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ స్టేషన్‌లో సంబంధిత బూత్ లెవల్ అధికారి ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ తేదీల్లో ప్రజలు ఎవరైనా తన పేరు, ప్రస్తుతం ఉన్న ఓటర్ లిస్ట్‌లో నమోదు అయి ఉందా, లేదా అనేది బీఎల్‌ఓ వద్ద లిస్ట్‌లో చూసుకోవచ్చానన్నారు. 18సంవత్సరాలు నిండిన, అక్టోబర్ 1,2023నాటికి 18సంవత్సరాలు నిండబోయే వారంతా ఫారం 8నింపి ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. ఫారం 8ద్వారా ఇప్పటికే ఓటర్‌గా నమోదు అయిన వారు వేరే చోటుకు మార్చుకోవడం, ఉన్న కార్డులో సవరణలు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారి వెంట ఆర్ఐ భూమయ్య, రెవెన్యూ సిబ ్బంది ఉన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రంజిత్

కోరుట్ల, ప్రభాతవార్త



బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పట్టణానికి చెందిన ఆకుల రంజిత్‌ను నియమిస్తూ బీజేపీ ఓబీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్‌రాజ్ నియామకపత్రం అందజేశారు. నూతనంగా ఎన్నికైన రంజిత్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా పనిచేస్తానన్నారు. తన నియమానికి సహకరించి ఇందూరు ఎంపీ ధర్మపురి అవిరంద్, రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్‌రాజ్, జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## 5వ రోజు గడపగడపకు కాంగ్రెస్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు చేపడుతున్న గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం 5వ రోజుకు చేరింది. పట్టణంలోని పలు వీధుల్లో పర్యటించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ప్రజలు తెలిపారు. కేసీఆర్ దుర్మార్గపు పాలనలో ఉన్నత వర్గాల వారికే మేలు జరిగిందని, పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నయీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి నర్సయ్య, సత్యనారాయణ, నాయకులు ముజిబిద్, మ్యాదరి లక్ష్మణ్, భాస్కర్, రియాజ్, వెంకటి, గంగాధర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తైబజారు వేలం నిలిపివేయాలని వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని వీధి వ్యాపారుల జీవనోపాదిని దెబ్బతినే అత్యంత ఆందోళనకరమైన తైబజార్ కలెక్షన్, వేలంను నిలిపివేయాలని కోరుతూ హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమీషనర్ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారుల నుండి తైబజార్ రుసుం అక్రమంగా వసూలు చేయడంపై జోక్యం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాకర్ ్స ఫెడరేషన్‌నాయకులు షాహెద్ మహ్మద్ షేక్‌తో పాటూ వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జనహృదయనేత మరపురాని మహానేత వైఎస్ఆర్ అని గుర్తుచేసుకున్నారు. ఉచిత విద్యుత్, 108, 104, ఉపాధి హామీ పథకం, ఫీజు రీయంబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ, పావలా వడ్డీకే ఋణాలు, అభయ హస్తం రూ.2 కే బియ్యం ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన జననేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడిశాల పరమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ది శివ, దంసాని రమేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందారుల సోసైటీ అధ్యక్షులుగా శంకర్ యాదవ్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండల ప్రాథమిక గొర్రెల అల్గునూర్ గ్రామ ప్రాథ మిక గొర్రెల పెంపకం దారుల సహ కార సంఘం. లి. అధ్యక్షులుగా మెండే శంకర్ యా దవ్‌ను ఏకాగ్రీవంగా ఎన్నుకు న్నారు.శనివారం గ్రామంలో ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహంచిన ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహాకార సంఘం సమావేశంలో అధ్యక్షులుగా మెండే శంకర్, కార్యదర్శి తమ్మనవేణి లక్ష్మయ్య,ఉపాధ్యక్షులుగా వేల్పుల సంతోష్, కోశాధికారిగా కొమ్మ శ్రీనివాస్, సలహదారులుగా చౌదరి పర్శా రాములు,డైరెక్టర్‌లుగా కొమ్మ రాధ,మెండే రాజవ్వలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన నూతన పాలక వర్గాన్ని ఎనిమిదవ డివిజన్ కార్పోరేటర్ సల్ల రవిందర్ శారద రవిందర్,జాపశ్రీనివాస్ అబినందించారు.

## మాక్ పోలింగ్ నిర్వాహణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3వందల మంది విద్యార్థులు ఓట హక్కును వినియోగించుకోగా, వారికి ఓటుపై అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ జిందం రాజేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మ్యాకల గంగాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంతోష్, నటరాజన్, శ్రీనివాస్, హబీబ్, అహ్మద్, మొజీద్దీన్, సారా, నిషాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల మాజీ ప్రజా ప్రతినిధులకు ఇస్తున్న మాదిరిగా పెన్షన్ ఇవ్వాలి

### మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ నారాయణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ఏడేళ్లపాటు ప్రజాసేవలో నిమగ్నమై గ్రామాలాభివృద్ధియే ధ్యేయంగా పనిచేసిన మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్లను ఏ రాజకీయ పార్టీ మద్దతు తెలిపినా రాబోయే ఎన్నికల్లో గ్రామాల్లో మా సపోర్ట్ ఉంటుందని జగిత్యాల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మచ్చ నారాయణ అన్ని రాజకీయపార్టీలకు విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్‌ల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ముందు మచ్చ నారాయణ ఆధ్వర్యంలో 3 రోజులుగా మాజీ సర్పంచులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మచ్చ నారాయణ మాట్లాడుతూ ఎంపి, ఎమ్మెల్యే ఇతర చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించిన మాజీలు ఇస్తున్న పెన్షన్ సదుపాయాన్ని మాజీ సర్పంచులకు 10 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచుల్లో నిరుపేదలైన వారికి డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, ప్రమాద భీమా భూమిలేని పేద మాజీ సర్పంచులకు 2 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మాజీ సర్పంచుల సంక్షేమం కోసం 100 కోట్ల నిధులు కేటాయించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలన్నారు. దీక్షలో ఎన్నం కిషన్‌రెడ్డి, బాల ముకుందం, పెంబి పెద్ద మల్లయ్య, ఎండి సలిమ్, పుదరి నర్సయ్య,



మిట్టపెల్లి జలపతి, నిమ్మల భారతిరెడ్డి, జంగా గంగా స్వామి, రాజగంగారాం, అబ్దుల్ సలీమ్, మిట్టపెల్లి మోహన్‌రెడ్డి, మామిడాల గంగాధర్, చిలువేరి రమేష్, రెబ్బాస్ మల్లయ్య, గంధం లక్ష్మయ్య, దుబ్బాక రాజాం, సిపెల్లి లచ్చయ్య, భూపెల్లి దేవయ్య, కొత్తకొండ లింగాగౌడ్, మామిడాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక అంగడి బజార్‌లో దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ వైయస్సార్ రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు 108 అంబులెన్స్, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి గొప్ప గొప్ప సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గడ్డం చంద్రమోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డిజిఎంకు ఆత్మీయ సన్మానం



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో పర్యావరణ అధికారిగా విధులు నిర్వహించి, ఆర్జీ 3 ఏరియాకు పర్యావరణ అధికారిగా బదిలీపై వెళ్తున్న డిజిఎం రాజారెడ్డిని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం ఏరియా జిఎం ఎల్‌వి. సూర్యనారాయణ, ఏరియాలోని అన్ని విభాగాల ముఖ్య అధికారులు శాలువాలతో సన్మానించచి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఏరియా రక్షణాధికారి బి. రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి. రాజేంద్ర ప్రసాద్,



డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ప్రాజెక్ట్ ఇంజనీర్ విజయ్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## వైఎస్సార్ పేదల కోసం చేసిన సేవలు ఎనలేనివి

**- ఘనంగావైఎస్.రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి**

ముత్తారం, ప్రభాతవార్త.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి పేదల కోసం చేసిన సేవలు ఎనలేనివని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో వైఎస్సార్ 14వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి మాజీ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మాజీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలతోపాటు, ఆరోగ్యశ్రీ, 108, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, ప్రాజెక్ట్‌లు ఇలా ఎన్నో కార్యక్రమాలను వైఎస్సార్ ముఖ్యమంత్రిగా చేశారని అన్నారు. అప్పుడు ఆయన ఆలోచనలనే ఇప్పటి ప్రభుత్వాలు ఇంకా కొనసాగిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు వైఎస్సార్ ఆశయ సాధన కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ మండల మాజీ అధ్యక్షుడు వాజిద్ పాషా, సోషల్ మీడియా ప్రతినిధి కోల విజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గాదం శ్రీనివాస్, కుమార్ తదితరులున్నారు.

## సీనియర్ నెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

నెట్‌బాల్ సీనియర్ పురుషుల, మహిళల జగిత్యాల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ఈనెల 3న మల్యాల మండలంలోని ఎక్స్ రోడ్‌కు సమీపంలో గల ఆల్ఫోర్స్, ఎస్ఎస్‌వి పాఠశాల మైదానంలో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. గౌతమ్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 10 గంటల లోపు ఆధార్‌కార్డుతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 8978898116 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన శివ గణేష్ యూత్ సభ్యులు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో రాజారంపల్లి గ్రామంలో ముత్తునూర్ శివ గణేష్ యూత్ సభ్యులు బిఆర్ఎస్‌లో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు చేరినారు. రాజారాంపెల్లి సర్పంచ్ గెల్లు శేఖర్‌యాదవ్, ఎండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు సింహాచలం జగన్, ఎండపల్లి సర్పంచ్ మారం జలేంధర్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నేతలు కార్యక్రమాలు, పాల్గొన్నారు.

## నేటి అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గాన్ని విజయవంతం చేయాలి

**- మాటూరి రత్నం**

ఓదెల, ప్రభాత వార్త:



నేడు జరిగే అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గాన్ని విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి మాటూరి రత్నం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లిలో నిర్వహించే జిల్లా నూతన కార్యవర్గం 3వ తేది ఆదవారం ఉదయం 11 గంటలకు పెద్దపల్లిలోని సాయి గార్డెన్ లో సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోబడునని కావున సమస్త అంబేద్కర్ యువజన సంఘం కార్యకర్తలు, అభిమానులు, ఎస్సి, బిసి లతో పాటు విద్యార్థులు, యువకులు, మహిళా సోదరీమణులు, మేధావులు, అంబేద్కర్ భావజాలం కలిగిన అన్ని వర్గాల వారిని కమీటీలో తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు ఆవుల ఐలయ్య హాజరు కానున్నారని, కావున ఈ సమావేశానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా బట్టు కృష్ణ

ధర్మపురి,ప్రభాతవార్త :



ముదిరాజ్ సంఘం ధర్మపురి మండల శాఖ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకోగా అధ్యక్షుడిగా బట్టు కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా రెడ్డివేని సత్తన్న, ఉపాధ్యాక్షులుగా పంబాల దేవన్న, గాడిచర్ల తిరుపతి, సత్తన్నలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల శాఖ యూత్ అధ్యక్షునిగా సతీష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్య వర్గాన్ని ముదిరాజ్ సంఘం పట్టణ శాఖ అధ్యక్షులు జెట్టి రాజన్నతో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు సన్మానించి అభినందించారు.

## గొల్లపల్లిలో మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల సమైక్య సమావేశం గొల్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మిషన్ శక్తి స్కీం గురించి మహిళా సాధికారత గురించి, 181-సఖీ, 1098-చైల్డ్ హెల్ప్‌లైన్, వివిధ హెల్ప్‌లైన్‌ల గురించి వివరించడం జరిగింది. మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 60 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు ఫించన్ రాకపోయినా, ఇంట్లో పిల్లలు తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా, 14567 నెంబర్‌కు ఫోన్ చేయాలి అని సూచించారు. వికలాంగుల ఫించన్లు సదరం సర్టిఫికేట్లు కోసం, ట్రై సైకిల్ కోసం ధరఖాస్తు చేసుకోవాలన్న 145326 హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఎపియం త్రివేణి, డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని, జెండర్ స్పెషలిస్టు గౌతమి, హేమశ్రీ, సెర్ప్ సిసిలు, మండల సమైక్య అధ్యక్షు లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం రాజశేఖర్‌రెడ్డి కి ఘన నివాళులు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు తన నివాసంలో శనివారం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, టిపిసిసి ఫిషర్‌మెన్ రుత్త నారాయణలు మాట్లాడుతూ వైఎస్సార్ 1949లో జన్మించి 28సం.ల వయస్సులోనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారాని తెలిపారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా నాలుగు సార్లు ఎంపిగా గెలిచి ఓటమి ఎరుగని నేతగా చరిత్రలో నిలివారాని గుర్తుకు చేశారు.సిఎంగా తొలి సంతకం ఉచిత కరెంట్ ఫైల్ మీద సంతకం పెట్టడం జరిగిందని పేద ప్రజలకు రోగాలు వస్తే కార్పొరేట్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం అందించిన ఘనత వైఎస్ఆర్ దేనని గుర్తుకు చేశారు. ఇలాంటి పథకాలతో రాష్ట్రంలో సంచలనం సృషించిన ఘనం వైఎస్‌దేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముద్దం ప్రశాంత్, కొరె రాజ్‌కుమార్, తమ్మెల ప్రసాద్, బైండ్ల శ్రీకాంత్, జీదుల శ్రీలోక్, గణేష్ సింగ్, సమీర్, అస్లాం, భవని, రాజేందర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

**నివాళులర్పించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి...**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని జువ్వాడి భవనంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పూలమాల వేసి శనివారం ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి, అల్లూరి మహేందర్‌రెడ్డి, కొమిరెడ్డి లింగారెడ్డి, తుమ్మనపల్లి రాంప్రసాద్, అబ్దుల్ హఫీజ్, బెజ్జారపు శ్రీనివాస్, ఎల్లా నరేష్, కంబ సురేష్, ఇల్లెందుల రాజు, రేగుంట సంతోష్, నరేష్, అరుణ్, అనంద్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఓటు హక్కుతోనే రాజ్యాధికారం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



ఓటు హక్కుతోనే రాజ్యాధికారం సాధించవచ్చని ఆర్డీఓ దూలం మధు తెలిపారు. 18సంలు నిండిన ప్రతి ఒక్క యువతి యువకుడు ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ మండలంలోని సాతారాం గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమంను బూత్ స్థాయి అధికారులను పరిశీలించి అనంతరం వారికి శనివారం పలు సూచనలు చేశారు. ఈమేరకు తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్గి ఉండాలని అంతే బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అక్టోబర్ నెల వరు 18సం.లు నిండిన వారు ఓటరుగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర్ సింగ్, బూత్ లెవల్ అధికారులు, సర్పంచ్ లక్ష్మి మహిపాల్, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

ఇటీవల దుబాయ్‌లో బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందిన పీసు సతీష్ నిరుపేద కుటుంబం అని తెలుసుకున్న మెట్‌పల్లి రెడ్డి డివిజన్ సభ్యులు మృతుని కుటుంబానికి అండగా నిలిచారు. ఉండడానికి సరియైన ఇల్లు లేక పేదరికంలో ఉన్న సతీష్‌కుటుంబానికి డివిజన్‌రెడ్డిలు రూ.1,52,002ల ఆర్థిక సాయం మృతుని అమ్మకు శనివారం అందజేసి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అంజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి డివిజన్ సభ్యులు నెరెళ్ల మోహన్‌రెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, మహేందర్, మాధవ్, సతీస్, శ్రావణ , అజయ్, దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని ఆర్డీఒకు వినతి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

తమ భూములు తమకు ఇప్పించాలంటూ గత నెల రోజుల నుండి అలుపెరుగని పోరాటం చేస్తూ అధికారుల దగ్గరికి, నాయకుల దగ్గరికి వెళ్ళి కొందరు తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. వివరాళ్ళోకి వెళితే...మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన బంజారా గిరిజన తండా వాసులు తమ తాతలు, ముత్తాతలు గత 50సం.లుగా 1040/1/1/1 సర్వే నెంబర్‌లో గల 243 ఎకరాలలో ఆవులను, గొర్రెలను మేపుతూ జీవనోపాధి పొందుతూ కనీసం గుంట భూమి లేని గిరిజన వాసులు 44 కుటుంబాలు గుట్ట వెనకాల ఉన్న భూమి మీద ఆదారపడి జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దృష్టికి తీసుకెళ్ళగా అధికారులతో సర్వే నిర్వహించి తమకు చెందిన భూమలైతే తమకు అందజేస్తామని హామీ ఇవ్వగా శనివారం మెట్‌పల్లి ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం బంజారాలు అందజేశారు. ఈ మేరకు ఆర్డీఓ మాట్లాడుతూ ఈ విషయమై తమ అధికారులతో వీలైనంత తొందరగా సర్వే నిర్వహించి తమకు పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాటోత్ నాయక్, గుగ్లావత్ రాజేందర్ నాయక్, గుగ్లావత్ లక్ష్మణ్ నాయక్, భూక్య తేజ నాయక్, సుభాజీ నాయక్, ఇస్లావత్ తిరుపతి నాయక్, తదితరులున్నారు.

## ఎమ్మెల్యే రవి శంకర్ ని విమర్శిస్తే ఊరుకోం

**మల్యాల, ప్రభాత వార్త:**

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పట్ల అనుచితంగా మాట్లాడితే ఊరుకోమని అంబేద్కర్ సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకంలో అర్హులైన వారందరికి దశలవారీగా లబ్ధి చేకూరుస్తామని ఎమ్మెల్యే రవిశంకర్ స్పష్టం చేసినప్పటికి కావాలని రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ దళిత సంఘ నాయకులమని ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేయడం ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. దళిత బంధు ఎంపికలో పారదర్శకంగా దశలవారీగా అందించేందుకు ఎమ్మెల్యే తీవ్రంగా కృషి చేస్తున్నారని, ప్రజాదరణ కలిగిన ఎమ్మెల్యే పై దళిత ద్రోహి అనడం అవివేకమని, ఎమ్మెల్యే పై నోరు పదేసుకుంటే ఊరుకోబమని వారు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**-మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్, పిఒపి వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్**

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



పెయింటర్స్, పిఒపి వర్కర్స్ అసోసియేషన్ సంఘంలో సభ్యత్వం పొందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్, పిఒపి వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్ తెలిపారు. మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్, పిఒపి వర్కర్స్ అసోసియేషన్ సభ్యుడు, పట్టణానికి చెందిన ఆరవ వార్డు శాంతి నగర్‌కుచెందిన ఎర్రబోతుల మల్లేష్ ఇటీవల మృతి చెందగా మృతుని భార్యకు సంఘం తరుపున రూ.10వేలను శనివారం మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్, పిఒపి వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్ ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు జనగాం రమేష్, షేక్ సోను, మొండెద్దుల అనిల్, ఖాతా యాదగిరి, మారంపల్లి రాజశేఖర్, శ్రీనివాస్, జనగాం నరసింహులు, నక్క కరుణాకర్, మారంపల్లి రాజు, రాపాల శ్రీనివాస్, సిర రవి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిస కావద్దు

**-మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్**

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిస కావద్దని మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ తెలిపారు. శనివారం మెట్‌పల్లి మండలంలోని మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు, గంజాయికి, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని బానిసలుగా మారవద్దని కోరారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు మోటార్ సైకిళ్ళు ఇవ్వవద్దని కోరారు.ఈ నెల తొమ్మిదవ తేదిన మెట్‌పల్లి కోర్టులో జరిగే లోక్‌అదాలత్‌కు కక్షిదారులు ఉపయోగించుకుని వరకట్నపు, మెయింటనెన్స్, గృహ హింస, చెక్ బౌన్స్, భూతగాదా కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. న్యాయవాదులు వివిధ చట్టాలపైప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు తెడ్డు ఆనంద్, సిఐ లక్ష్మీనారాయణ, ఎస్సై ఉమాసాగర్, సర్పంచ్ తిరుపతిరెడ్డి,వెంకటనర్స య్య, రాజ్‌మహ్మద్, సురక్ష; సుధాకర్, గంగాధర్, సాయికృష్ణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



రాఖీ పండగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివోఎలకు రూ.3ల గౌరవ వేతనం పెంచుతూ సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయం ఎదుట మండల వివోఎలు సిఎం కెసిఆర్ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తమ శ్రమను గుర్తించి సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమని ఎప్పటికి సిఎం కెసిఆర్‌కు ఋణపడి ఉంటామని తెలిపారు. ఈ కార క్రమంలో ఎపిఎం శంకర్, సిసి, ఆయా గ్రామాల వివోఎలు పాల్గొన్నారు.

## నా భూమి నా దేశం

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

నా భూమి నాదేశం మట్టి సేకరణ కార్య క్రమంలో భాగంగా మండలంలోని వేములకుర్తి గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు సురభి నవీన్, మండలాధ్యక్షుడు బట్టు జకరయ్యల ఆధ్వర్యంలో మట్టి సేకరణ కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ మేరకు బిజెపి శ్రేణులు మాట్లాడుతూ నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ అమృత కలశంలో మట్టి సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుంటుక సదాశివ్, బత్తుల శ్రీనివాస్, రణధీర్, ఇల్లెందుల చారి, మాలెపు శ్రీనివాస్, స్వామి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో నా మట్టి నా దేశం

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

ప్రధాని మోడీ పిలుపు మేరకు నా మట్టి నాదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మెడిపల్లి గ్రామంలో బిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మట్టి సేకరణ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆజాద్ కా అమృత మహోత్సవం స్వతంత్ర్యం సిద్దించి 75సం.లు పూర్తయిన సందర్భంగా ఈ దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైనటువంటి లక్షలాది మంది సమరయోధులను స్మరించుకుంటూ ఢిల్లీలో నిర్మిస్తున్నటువంటి అమృతవాటికను స్వతంత్ర్య సమరయోధుల ఆర్మీ జవాన్లు, రైతుల ఇంటి నుండి మట్టిని సేకరించి పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసు రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## ఓటు హక్కుతోనే రాజ్యాధికారం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

ఓటు హక్కుతోనే రాజ్యాధికారం సాధించవచ్చని ఆర్డీఓ దూలం మధు తెలిపారు. 18సంలు నిండిన ప్రతి ఒక్క యువతి యువకుడు ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ మండలంలోని సాతారాం గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమంను బూత్ స్థాయి అధికారులను పరిశీలించి అనంతరం వారికి శనివారం పలు సూచనలు చేశారు. ఈమేరకు తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్గి ఉండాలని అంతే బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అక్టోబర్ నెల వరు 18సం.లు నిండిన వారు ఓటరుగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర్ సింగ్, బూత్ లెవల్ అధికారులు, సర్పంచ్ లక్ష్మి మహిపాల్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. వర్ధంతి పురస్కరించుకుని వైఎస్ఆర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ పేదల పెన్నిధి, జలయజ్ఞ ప్రధాత వైఎస్ఆర్ లేకపోవడం తీరని లోటన్నారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఫీజ్ రీయంబర్స్‌మెంట్ ద్వారా ఎంతో మంది ఉన్నత చదువులు చదివారని, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎంతో మంది కార్పొరేట్ వైద్య సౌకర్యాలు పొందారని గుర్తుచేశారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్ఆర్ సంక్షేమ పథకాల సాధనకై ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రచార కార్యదర్శి ఎడబోయిన ప్రభాకర్, పట్టణశాఖ అధ్యక్షుడు పాపగారి రాజు, మైనార్టీ నాయకులు మహ్మద్ యాదుల్, గణేష్, శ్రీకాంత్, అప్సర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

### -డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ పోస్టుకు అతిథి అధ్యాపక నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి శనివారం తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ 55 శాతం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. పీహెచ్‌డీ,నెట్,సెట్ మరియు పూర్వానుభవం కల్గిన వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వివరించారు. అర్హత కల్గిన అభ్యర్థులు సోమవారం డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 2గంటలకు జరిగే డెమో మరియు ఇంటర్వ్యూలకు ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

## ఈ నెల 4,5న మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఈ నెల 4,5న గంభీరావుపేట మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలు జరుగనున్నట్లు మండల విద్యాధికారి బన్నాజి శనివారం తెలిపారు. 4వ తేదిన 14, 17 సంవత్సరాల లోపు బాలురకు ఉదయం 9 గంటల నుండి, 5వ తేదిన 14,17 సంవత్సరాల లోపు బాలికలకు ఉదయం 9 గంటల నుండి మండల కేంద్రంలోని కేజీ టు పీజీ మైదానంలో క్రీడలు జరుగనున్నట్లు వివరించారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడలున్నట్లు తెలిపారు. ఇట్టి పోటీలకు 9వ తరగతి లోపు చదువుతుండి 14 సంవత్సరాల బాలురు, బాలికలు మరియు 11వ తరగతి లోపు చదువుతుండి 17 సంవత్సరాల బాలురు, బాలికలు అర్హులని పేర్కొన్నారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు వయస్సు నిర్ధారణకు పాఠశాల సర్టిఫికెట్ మరియు ఆధారుకార్డుతో హాజరు కావలన్నారు. వివరాలకు మండల క్రీడల కన్వీనర్ శ్యాంసుందర్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కాల్వ శ్రీరాం పూర్ తహసీల్దార్ జాహెద్ పాషా సూచించారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలో ఓటర్ నమోదు ప్రక్రియ పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. శనివారం మండలంలోని గంగారం,వెన్నంపల్లి,కాల్వశ్రీరాంపూర్ పోలింగ్ స్టేషన్లను తహసీల్దార్ పరిశీలించి బిఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 1.2023 నాటికి 18 సంవత్సరాల నిండబోయే యువతీ,యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నేడు,రేపు ఓటర్ నమోదు ప్రక్రియపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వారు సూచించారు.ఓటర్ ఐడి కార్డులో తప్పులు సవరణలు మార్పులు చేర్పులు ఉంటే చేసుకోగలరని వారు కోరారు.

## అర్హులైన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### - తహసీల్దార్ ఎండి బషీరుద్దీన్

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తహసీల్దార్ ఎండి బషీరుద్దీన్ ఓటు ప్రాముఖ్యతను,ఓటర్ నమోదు,ఓటు హక్కు సద్వినియోగం పై అవగాహన కల్పించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమం పక ఢ్బందీగా చేపట్టామని,అర్హులందరికి ఓటు హక్కు కల్పించేందుకు సహకరించి,పక్కా ఓటర్ జాబితా రూపకల్పనకు గాను తోడ్పడాలని అన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ అక్టోబర్ 1వ తేదీ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని,అర్హులందరూ విధిగా ఓటు హక్కును నమోదు చేసుకొని ఉండాలని తెలుపుతూ,ఓటు ప్రాముఖ్యతను వివరించారు. సెప్టెంబర్ 2,3 తేదీలలో మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని,బూతు స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంపు నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ జాబితాతో అందుబాటులో ఉంటారని,ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ పేర్లు ఓటర్ జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని,వెబ్సైట్,ఓటర్ హెల్ప్ లైన్,మొబైల్ యాప్ ద్వారా ఫోటో జాబితా పేరు సరిచూసుకొని,లేని పక్షంలో తప్పనిసరిగా నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,లెక్చరర్స్,గిర్దావర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని గాంధీచౌక్‌లో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజశేఖర్ 14 వర్ధంతిసందర్భంగా కాంగ్రెస్ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడు అని అన్నారు.ఫీజు రియంబర్ మెంట్ తో చాలా మందికి ఉన్నత విద్య అందించడం జరిగిందని అన్నారు.పేదల వైద్యం కోసం ఆరోగ్య శ్రీని అమలు చేయడం జరిగిందని అన్నారు.108 వంటి సేవలు అందించారని అన్నారు.నేతన్నల కోసం అంత్యోదయ కార్డులను అమలు చేశారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కార్డులను తొలగించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,కాముని వనిత, ఆకునూరి బాల్‌రాజ్,తంగళపల్లి మండల అధ్యక్షుడు టోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## పవన్ కల్యాణ్ అభిమానుల సామాజిక సేవా కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా అభిమాన సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని కల్యాణ్ నగర్‌లోని అజయ్ డెంటల్ ఆసుపత్రిలో ఉచిత డెంటల్ చెకప్, ఉచిత డిజిటల్ ఎక్స్ రే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు నెలకంటి రాములు హాజరై కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో అభిమాన సంఘాల నాయకులు, అభిమానులు కేసారపు రాకేష్, గొడిసెల మహేందర్, ఆంజనేయులు, భైరం సంతోష్, నూకల అభిషేక్, జాక్, పృథ్వీరాజ్, రమేష్, గర్వందుల శ్రీకాంత్, బన్నీ, రాహుల్, గగన్, అవినాష్, జాషువా, వర్షిత్, అనురాగ్ తదితరులున్నారు.

## మల్యాలలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని సోనియా గాంధీ గుడి వద్ద స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ 14వ వర్ధంతిని మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైయస్సార్ ముఖ్యమంత్రి హయంలో ప్రవేశపెట్టిన పథకాలను గుర్తు చేస్తూ రైతు రుణమాఫీ, కరెంట్ బిల్లుల మాఫీ, ఆరోగ్య శ్రీ పథకం, ఫీజు రియంబర్స్‌మెంట్, రైతు ధాన్యం కొనుగోలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మండల మాజీ అధ్యక్షులు వెల్మ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నేరెల్ల సతీష్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షుడు లక్ష్మణాచారి, మరంపల్లి సరోజన గంగాధర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎడవెల్లి రాజిరెడ్డి, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శనిగరపు తిరుపతి, సుల్తాన్ సుదర్శన్, మల్యాల పట్టణ యూత్ అధ్యక్షుడు కటుకం వినయ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఇమామ్, కాంగ్రెస్ నాయకులు నలువల సంజయ్, ఇతచెట్టు అంజి, సోషల్ మీడియా ఇంచార్జ్ అంకం భాస్కర్, తల్లా హరినాథ్, కిషన్ రెడ్డి, నల్ల తిరుపతి రెడ్డి, దూడం రాజాంజనేయులు, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి దేవాలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అనుబంధ ఆలయమైన గణపతి దేవాలయంలో వేద పండితులు, అర్చకులు శనివారం అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో గణపతికి ఉపనిషత్తులతో అభిషేకం,విశేష పూజలు,హారతి,మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో గణపతి ఆలయంలో పాటు శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

# పొయ్యిలో మంటలు లేకుండానే.. తుక తుక ఉడుకుతున్న పప్పు దినుసుల ధరలు

**- కిలో కందిపప్పు**
**ధర 170-200 రూపాయలు.. పలుకుతుంది**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రతియేటా అతివృష్టి, అనావృష్టితో పప్పు ధాన్యాల వంటలు తక్కువ విస్తీర్ణంలో సాగుచేయడం, దీనికి తోడు అతివృష్టి, ఆనావృష్టి పరిస్థితులు దాపరించడంతో పప్పు దినుసుల ధరలు పొయ్యి కింద మంటలు లేకుండానే తుక తుక ధరలు ఉడికిస్తున్నాయంటూ పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు లబోదిబో మంటున్నారు. నిన్న, మొన్నటి వరకు టమాటా, పచ్చిమిర్చిలాంటి ధరలు ఆకాశాన్ని అంటితే ఇప్పుడు మార్కెట్లో పప్పుల ధరలు భగభగ మంటున్నాయని జనం వాపోతున్నారు. పాలక ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలు అదుపుచేయడంలో పూర్తిగా విఫలమయ్యారని జనం మండిపడుతున్నారు. పెట్టుబడిదారి సంస్థలు మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు ఎప్పటికప్పుడు అంచనాలు వేస్తూ బ్లాక్ మార్కెట్ గోదాంలలో నిల్వలు చేసి కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెరిగేలా కుట్రలు చేస్తున్నారని జనం గగ్గోలు పెడుతున్నారు. గత సంవత్సరం క్రితం కందిపప్పు 100రూపాయలు కిలో లభించగా, ఇప్పుడు 170-180 రూపాయలు దొరుకుతుందని, గ్రేడ్-ఎ రకం కందిపప్పు 200 రూపాయల వరకు ధర పలుకుతుందని, శెనగపప్పు గత సంవత్సరం క్రితం 60రూపాయలకు లభించగా, ప్రస్తుతం 90-100 రూపాయల వరకు ధర పలుకుతుంది. పెసరపప్పు గత సంవత్సరం 120 రూపాయలకు కిలో లభించగా, ప్రస్తుతం 140 రూపాయలకు కిలో అమ్ముతున్నారు. అల్లం గత సంవత్సరం 60 రూపాయలకు కిలో లభించగా, ప్రస్తుతం 200 రూపాయలకు కిలో లభిస్తుంది. ఎల్లిపాయలు గత సంవత్సరం కిలో 80 రూపాయలు లభించగా, ఇప్పుడు 180-200 రూపాయల వరకు లభిస్తున్నాయి. ఉల్లిగడ్డ గత సంవత్సరం 20 రూపాయలకు కిలో లభించగా, ప్రస్తుతం 50 రూపాయలకు లభిస్తుంది. జీలకర్ర కిలో గత సంవత్సరం 250రూపాయలకు లభించగా, ప్రస్తుతం మార్కెట్లో 750రూపాయలకు లభిస్తుంది. మినుములు గత సంవత్సరం కిలో 100రూపాయలకు లభించగా, ప్రస్తుతం 130 రూపాయలకు లభిస్తున్నాయి. పసుపు కొమ్ములు గత సంవత్సరం కిలో 60రూపాయలకు లభించగా, ప్రస్తుతం 130రూపాయలకు కిలో లభిస్తున్నాయి. సాంబ మసూరి బియ్యం గత సంవత్సరం 40రూపాయలకు కిలో లభించగా, ప్రస్తుతం 60రూపాయలకు కిలో లభిస్తుండడంతో పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజల ఆర్థిక సి ్థతిగతులు అంతగా పెరగకపోవడంతో నిత్యం వారి జీవితాలు సతమతమవుతున్నాయని వాపోతున్నారు. మంచినూనెల ధరలు గత సంవత్సరం లీటర్ ప్యాకెట్ 180 రూపాయలకు లభించగా, ప్రస్తుతం 190రూపాయలకు లభిస్తుంది. పేదవాడికి మార్కెట్లో ఏ వస్తువు కొనుగోలు చేస్తామన్న అధిక ధరలతో మధ్య తరగతి కుటుంబాలు కొనుగోలు చేయడానికి సతమతమవుతున్నారు. ఎన్నికల సమయాలలో రాజకీయ పార్టీల నేతలు ఇచ్చిన హామీలలో కనీసం పేద, మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం పడకుండా నిత్యవసర వస్తువులపై ప్రభుత్వాలకు ఆజమాయిషి లేకుండా పోవడం పెట్టుబడిదారులకు పాలక ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం బాసటగా నిల్వదంతో గరిబోళ్ల బతుకులు అమ్మపోతే అడవి, కొనపోతే కొరివిగా మారాయిని ప్రజలు వాపోతున్నారు. గత 5సంవత్సరాలుగా పప్పు దినుసుల ధరలు పెరుగుతూ వస్తుండడంతో ప్రభుత్వం అపరాలు పండించే రైతులకు ఎం.ఎస్.పి. రేటు కంటే 400-500 రూపాయలు అదనంగా చెల్లించి రైతులను ప్రోత్సాహిస్తే పప్పు ధాన్యాల పంటల



విస్తీర్ణం పెంచి దిగుబడి సాధిస్తే పప్పు దినుసుల ధరలు ఆకాశం నుండి కిందికి దిగివస్తాయని రైతులు వాపోతున్నారు. ఎంతసేపు ఇతరత్ర సాంకేతిక రంగాలకు కేటాయింపులు చేసే బడ్జెట్ సొమ్ము ప్రభుత్వాలు పంటలు పండించే రైతాంగంపై ఎక్కువ ఖర్చు చేస్తే ఆహార ధాన్యాల కొరత తీరుతుందని, అప్పుడే అన్ని వర్గాల ప్రజలకు నిత్యవసర వస్తువుల సరుకులు అందుబాటులో ఉంటాయని ప్రజలు వాపోతున్నారు. రేపు రాబోయే సాధారణ ఎన్నికలలో అది చేస్తం.. ఇది చేస్తం.. అంటూ ఆచారణకు ఆమోద యోగ్యంకాని ఉత్తర కుమారుల ప్రగాల్బాల కంటే.. తప్పుడు మోసపూరిత హామీలు ఇవ్వకుండా పార్టీల నేతలు అన్ని వర్గాల ప్రజలకు సమృద్ధిగా ఆహార ధాన్యాలతో పాటు నిత్యవసర వస్తువులు సాగునీరు, తాగునీరు.. వైద్యం, విద్య, విద్యుత్ లాంటి మౌళిక సదుపాయాలను ప్రజలకు అందుబాటులో ఉంచే ప్రజా సంక్షేమ ప్రభుత్వాలు ప్రజల ముందుకు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆహార ధాన్యాల ధరలు అదుపులో పెట్టలేని పాలక ప్రభుత్వాలు.. ప్రజల ప్రాణాలకు ఏం భరోసా కల్పిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆకాశాన్నంటిన పప్పుధాన్యాలు, నిత్యవసర వస్తువుల ధరల తగ్గించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

**- మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ**







**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం కళాకరులను ప్రోత్సహిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. శనివారం కాలేజి గ్రౌండ్‌లో లంబోదర కల్చర్ అకాడమి,శ్రీ విజ్ఞరాజా కూచిపూడి అకాడమి అధ్వర్యంలో 76 స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన 766 మంది చిన్నారులతో సామూహిక నృత్య ప్రదర్శన కార్యక్రమంకు ముఖ్య అతిథిలుగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, తోట అగయ్య,బొల్లి రామోహన్, గూడురి ప్రవీణ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కళలను కవులను,కళాకారులను ప్రోత్సహిస్తు సంస్కృతిక సాంప్రదాయల మానవ విలువను కాపాడుతూ సుపరిపాలన అందించడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ఎంతో మందిలో చైతన్యం రగిలించి ఉద్యమానికి అయువు పట్టుగా నిలిచిన కళాకారుల గౌరవిస్తు గౌరవ వేతనాలు అందించడం జరుగుతుందని అన్నారు. వరల్డ్ రికార్డ్స్‌లో పేరు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి సలీం, హిందు పరిరక్షణ సమితి నాయకుడు పత్తిపాక సురేష్, బిఆర్ఎస్ నాయకులు దూమల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 18వ రోజుకు చేరిన సెకండ్ ఏఎన్ఎంల సమ్మె

**- సంఘీభావంగా రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెకండ్ ఎఎన్ఎంల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న సమ్మె శనివారంతో 18వ రోజుకు చేరుకుంది. ఎఐటియుసి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం సమెమ శిబిరంలో నిర్వహించారు. సమావేశంకు ఎఐటియుసి డిస్ట్రిక్ జనరల్ సెక్రటరీ కదారి సునీల్ అధ్యత వహించగా, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య హాజరై మాట్లాడారు. ప్రభుత్వం చర్చలు జరిపిన అంశాలను జీవో సర్క్యులర్ రూపంలో వెంటనే విడుదల చేయాలని, మెడికల్ వైద్య విధాన పరిషత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. జీవో జారీ అయిన తరువాత 2 ఎఎన్ఎంల సమ్మె విరమించడం జనరుగుతుందని, జీవో జారీ అయ్యేదాకా సమ్మె కొనసాగిస్తామని, ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లెనిన్, రవి, అశోక్, స్వరూప, స్వూలాబ్ రాణి, రమాదేవి, స్వరూప, సుజాత తదితరులున్నారు.



### హరిహరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన

## ఎమ్మెల్యే డాక్టర్.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణవాడ హరిహరాలయంలో శ్రావణమాస సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆలయంలోని మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు బ్రాహ్మణోత్తములు మహా ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

### ప్రశాంత ఎన్నికల కోసం

## పోలీస్ శాఖ ముందస్తు అవగాహన సదస్సు

**- తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవటానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ జిల్లా ఉన్నత పోలీస్ శాఖ ఆదేశాల మేరకు చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై సామల రాజేష్ అధ్వర్యంలో శనివారం రోజున అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ముందస్తు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ సోషల్ మీడియాలో నిబంధనల మేరకే పోస్టులు పెట్టాలని, పార్టీలను గానీ, నాయకులను గానీ కించ పరిచే వివాదాస్పద వ్యాఖ్యలు చేయరాదని, మతాలు, కులాలకు సంబంధించి రెచ్చగొట్టే పోస్టులు కూడా చేయరాదని, ప్రతి వాట్సప్ గ్రూప్‌పై పోలీస్ శాఖ నిరంతర నిఘా పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో అమలు చేయబోయే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి వివరించారు. ప్రశాంత వాతావరణంను దెబ్బతీసేలా ప్రవర్తించినా, ఏ పార్టీవారైనా సరైన అనుమతులు లేకుండా ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు చేపట్టినా, డీజేలను వినియోగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, రైసస మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, మాజీ తాజా ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల మండల మాజీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు, న్యాయవాదులు, వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు సెంటర్లను పరిశీలించిన ఆర్డీవో

**మంథని - ప్రభాతవార్త:** ఓటరు నమోదుకు అదేవిధంగా సవరణలకు సంబంధించిన ప్రత్యేక క్యాంపెయిన్ శనివారం నిర్వహించగా మంథని నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి ఆర్డీవో హనుమ నాయక్ పలు ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రంతో పాటు మంథని మున్సిపల్‌లోని గంగాపురి, కూచ్‌రాజ్‌పల్లిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట తాహసీల్దార్ రాజయ్య, ఆర్‌ఐ రాజిరెడ్డి ఉన్నారు.



# ఆదిత్య ఎల్-1 ఉపగ్రహం ప్రయోగం వీక్షించిన విద్యార్థులు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగాన్ని వీక్షించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు మన భారతదేశం అంతరిక్షక్ష పరిశోధనలలో చరిత్ర సృష్టిస్తున్నదని, అగ్రదేశాలకు ధీటుగా పయనిస్తున్నదని అన్నారు. శాస్త్రవేత్తలు సూర్యుడి వాతావరణాన్ని వడపోసి, అక్కడి రహస్యాలను తెలుసుకునేందుకు శనివారం ఉదయం 11:50 గంటలకు ఆదిత్య ఎల్-1 ఉపగ్రహంతో పీఎస్ఎల్‌వీ-సీ 57 వాహకనౌక నింగిలోకి ప్రవేశపెట్టారని, ఇగడి నాలుగు నెలలపాటు ప్రయాణించి భూమి నుంచి సూర్యుడి దిశగా ఉన్న ఎల్-1 పాయింట్‌ను చేరుకోనుందని, 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని ఈ ప్రదేశంలోకి భారత్ ఉపగ్రహ ప్రయోగం చేపట్టడం ఇదే మొదటిసారని, ఈ ప్రదేశం నుంచి ఎలాంటి అవరోధాల్లేకుండా సూర్యుడిని నిరంతరం అధ్యయనం చేసే వీలుందని తెలిపారు. విజయవంతం కావడం పట్ల విద్యార్థులు ఆనోందత్సహాల మధ్య జాతీయపతాకాలను రెపరెపలాడించి, శాస్త్రవేత్తలకు



శుభాభినందనలు తెలియజేశారు. జయహో భారత్ జయహో ఆదిత్య, జయ జయ ఆదిత్య నినాదాలతో ప్రాంగణాన్ని మారుమ్రోగించారని, ప్రత్యేక్ష, ప్రసారాన్ని అందించిన యాజమాన్యానికి విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** నగర కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏకకాలంలో రుణ మాఫీ చేసి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించి, విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్‌మెంట్ చేసిన ఘనత వైఎస్ఆర్‌దే అని అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త కంకణ బద్ధులమై పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, దన్న సింగ్, పోరండ్ల రమేష్, దండి రవీందర్, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, అన్నె జ్యోతి, ఎగ్గడి శారద, ముక్క భాస్కర్, నెల్లి నరేష్, కంకణాల అనిల్‌కుమార్, షేక్ శేహెన్ష, ఆంజనేయులు, మహమ్మద్ భారీ, బషీర్, ఉప్పరీ అజయ్, మామిడి సత్యనారాయణరెడ్డి, ముల్కల యొన, తమ్మడి ఎజ్రా, హనీఫ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న పారమిత పాఠశాల విద్యార్థిని

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని శుభ శ్రీ సాహు చేసిన శాస్త్రీయ ఆవిష్కరణకు గాను స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు 2023 అందుకుంది. శుభ శ్రీ తన గైడ్ టీచర్ లలిత మోహన్ సాహుతో పాటు హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ సెంటర్‌లో డాక్టర్ కె.వి.రావు సైంటిఫిక్ సొసైటీ వారు 1 సెప్టెంబర్ 2023న నిర్వహించిన అవార్డు ఫంక్షన్‌లో ఈ అవార్డును అందుకున్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ యొక్క డైరెక్టర్ డాక్టర్ పివివిఆర్ శర్మ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ అవార్డును అందజేశారు. అవార్డుతో పాటు రూ.10వేల నగదు బహుమతి, సర్టిఫికేట్, ట్రోఫి అందజేశారు. 8 ఏప్రిల్ 2023న హైదరాబాద్‌లో డాక్టర్ కె.వి.రావు సైంటిఫిక్ సొసైటీ నిర్వహించిన స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు విజ్ఞాన ప్రదర్శనలో శుభ శ్రీ తన ఆవిష్కరణ అగ్రికల్చరల్ ఎకో ఫ్రెండ్లీ అగ్రో మెషిన్‌ను ప్రదర్శించింది. ఈ ప్రదర్శనలో ఆమె ప్రదర్శించిన ప్రాజెక్టు దేశవ్యాప్తంగా పాల్గొనే అన్ని పాఠశాలల్లో సైన్స్ కేటగిరి కింద ఉత్తమ ప్రాజెక్టుగా ప్రకటించి, ప్రతిష్టాత్మక స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డుకు ఎంపిక చేయబడింది. ఈ



సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్‌రావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్‌రావు, వియుఎం ప్రసాద్, వినోద్‌రావు, ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, శుభ శ్రీని ప్రత్యేకంగా అభినందించారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను తిరిగి అప్పగించిన లేక్ పోలీస్ కానిస్టేబుల్ ఎండి.గౌస్

**కరీంనగర్ క్రైం ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని మానేరు డ్యాం పోలీస్ ఔట్ పోస్టు వద్ద భగత్‌నగర్ కాలనీకి చెందిన డాక్టర్ ఎం.ఝాన్సీ శుక్రవారం ఉదయం నడక కోసం వెళ్లి తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నారు. అక్కడే విధి నిర్వహణలో ఉన్న లేక్ పోలీస్ కానిస్టేబుల్ ఎండీ.గౌస్ పెట్రోలింగ్ నిర్వహించే క్రమంలో సెల్‌ఫోన్ లభించగానే సంబంధిత లేక్ పోలీస్ ఆర్ఎస్ఐ సురేష్‌కుమార్‌కు తెలియజేశారు. ఫోన్ నెంబర్ ద్వారా యజమానిని గుర్తించిన లేక్ పోలీసులు యజమాని అయిన డాక్టర్ ఎం.ఝాన్సీ భర్త ఎం.రవీందర్‌కు సమాచారం అందించి, ఆ ఫోన్‌ను అందజేశారు. తనకు లభించిన వస్తువులను నిజాయితీగా బాధ్యులకు అప్పగించిన లేక్ పోలీస్ కానిస్టేబుల్ ఎండీ.గౌస్‌ను లేక్ ఔట్ పోస్ట్ ఆర్ఎస్ఐ సురేష్ అభినందించారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి అప్పగించినందుకు డాక్టర్ ఎం.ఝాన్సీ రవీందర్ దంపతులు లెక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# డా.వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి




**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని శనివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిలు హాజరై, వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్ఆర్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం గురించి, పేద ప్రజల అభ్యున్నతి గురించి, రైతులకు అందించిన రుణమాఫీ, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగశ్రీ ద్వారా కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించిన అన్ని వర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ వారు భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ సూర్యచంద్రులు ఉన్నంతవరకు వారి పేరు చిరస్మరణీయంగా నిలిచి ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కల్వల రామచందర్, వంగల విద్యాసాగర్, ఎండి.సలీముద్దీన్, పొరండ్ల రమేష్, షబానా మహమ్మద్, ఎర్ర శ్రీనివాస్, కొమ్మెర రవీందర్‌రెడ్డి, దీకొండ శేఖర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుంటే ఓట్లు వెయ్యం

- ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 02 :** రాష్ట్రంలో 56లక్షల జనాభా కలిగిన ముదిరాజులకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులుగా టికెట్ ఇవ్వకపోవడం నిరసిస్తూ మానకొండూర్ మండలం ముదిరాజ్ సంఘం నాయకులు గట్టు శ్రీధర్, నెల్లి మురళి, నెల్లి శంకర్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని కరీంగనర్ వరంగల్ జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా ప్రతిపాదికన ప్రకారం ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని రాజకీయ పార్టీలకు ముదిరాజులు ఓట్లు వేయమని తేల్చిచెప్పారు. ఇప్పటికైన బిఆర్ఎస్ పార్టీలో ముదిరాజులకు టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామాంజనేయ, పప్పు సమ్మయ్య, పిట్టల మధు, బైక రాజమౌళి, కునా శంకర్, మండల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఒక్కసారి అవకాశం ఇచ్చి కాంగ్రెస్‌ను అశీర్వదించి, ఆదరించండి

- సీతారాంపూర్‌లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ నాయకులు
- టీపిసిసి బీసి డిక్లరేషన్ చైర్మన్, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో శనివారం రోజున గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అంటూ నిర్వహించిన కార్యక్రమంలో టీపిసిసి బీసి డిక్లరేషన్ చైర్మన్, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు కలిసి కాంగ్రెస్ డిక్లరేషన్‌ను వివరిస్తూ గ్రామంలో కాలినడకన పాదయాత్ర చేస్తూ పర్యటించారు. గడప గడపకు వెళ్ళి గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో పెన్షన్‌లు, రేషన్ కార్డులు, డబల్ బెడ్ రూం ఇండ్లు గ్రామంలో రాకపోవడం ఎవరి వైఫల్యమో చెప్పాలని, బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్, విద్యుత్ అదనపు చార్జీలు, నిత్యవసర ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నాయని, వీటన్నింటి నుండి విముక్తి కలగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సారి అవకాశం ఇచ్చి, ఆశీర్వదించి, ఆదరించాలని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల ఇంటి నిర్మాణం కొరకు 5లక్షల సాయం, రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణ మాఫీ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో భాగంగా అంబేడ్కర్ అభయ హస్తం కింద ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 12లక్షల ఆర్థిక సాయం, ఎస్సీలకు 18శాతం, ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్లు అందజేస్తామన్నారు. అనంతరం పార్టీ జండాను ఆవిష్కరించి, మాజీ



ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, పీసిసి సభ్యులు కేడం లింగమూర్తి, జిల్లా నాయకులు చిటుమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్‌కుమార్, మండల నాయకులు పూదరి వేణుగోపాల్, రెడ్డి యాదగిరి, ఓరుగంటి భారతి, పోలు స్వప్న, పొన్నం సంపత్, ఎండీ షాబొద్దిన్, కాంతాల మహిపాల్‌రెడ్డి, గోగూరి మురహరిరెడ్డి, బండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ప్రారంభించి ఆరు నెలలైనా మొదలు కాని రోడ్డు విస్తరణ...!!

**- నానాటికి శిథిలమైపోతున్న రోడ్డు**

**- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న వైనం**

మల్యాల, ప్రభాత వార్త:





ముందే ఇరుకు రోడ్డు... ఆపై గుంతల మయం... ఈ రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఎన్నో ఏళ్ళుగా ఇబ్బందులు పడుతుండగా సాక్షాత్తు రాష్ట్రమంత్రి కొప్పుల ఈశ్వర్ రోడ్డు విస్తరణ కు శంకుస్థాపన చేసిన మొదలు కానీ వైనమిది. మల్యాల బ్లాక్ చౌరస్తా నుండి బైపాస్ రోడ్డు ద్వారా పెగడపల్లి మండలం వరకు 14 కిలోమీటర్ల తారు రోడ్డు విస్తరణ పనులకు గాను రూ. 2000 లక్షల అంచనాతో గత ఫిబ్రవరి 25న బైపాస్ మూల వద్ద రాష్ట్ర మంత్రి ఈశ్వర్ శంఖు స్థాపన చేయడంతో మల్యాల నుండి పెగడపల్లి వెళ్ళే వాహన దారులు ఎంతో సంతోషపడ్డారు. అయి తే మంత్రి శంఖుస్థాపన చేసి ఆరు నెలలైనా ఇంత వరకు ఇక్కడ నుండి ఒక్క అడుగు కూడా విస్తరణ పనులు మొదలు పెట్టకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. దీంతో బైపాస్ రోడ్డు నుండి పెగడపల్లి వెళ్ళే దారి గ్రానైట్ లారీలు, ఇసుక లారీలు, టిప్పర్లు భారీ యంత్రాల తో వెళ్ళే వాహనాలతో పూర్తిగా అధ్వాన స్థితికి చేరుకుంది. అడుగడుగునా అరగజం లోతు గుంతలు పగుళ్ళు తో రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది. ఈ రోడ్డు పై గుంతలపై నీరు నిలిచి రాకపోకలకు అవస్థలు పడుతుండగా మరోవైపు గుం తలపై స్థానికులు చెట్టు కొమ్మలను అడ్డం పెట్టుకుని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడుతు న్నారు. పొద్దంతా ఈ దారిపై వెళ్ళడమే కష్టంగా ఉందంటే ఇక రాత్రి పూట ఎలా ఉంటుందో తెలిసిందే..!! మల్యాల బైపాస్ రోడ్డు మూల వద్ద శిలాఫలకం మాత్రం రోడ్డు పనుల నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి

**- జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక**

జమ్మికుంట, ప్రభాత వార్త:

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ అన్నారు. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో మాజీ సిఎం, స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా 14వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...... వైయస్సార్ ముఖ్యమంత్రి హాయంలో ప్రవేశపెట్టిన పథకలను గుర్తు చేస్తూ రైతు రుణమాఫీ, కరెంట్ బిల్లుల మాఫీ, ఆరోగ్య శ్రీ పథకం, ఫీజు రియంబర్స్ మెంట్, రైతు ధాన్యం కొనుగోలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందారని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేసి అన్నదాతల మోఖం పై చిరునవ్వులు విరబూయించిన మహానీయుడు వైయస్సార్. నమస్తే అక్క య్యా.... నమస్తే చెల్లెమ్మ.... నమస్తే తమ్ముడూ.... నమస్తే.... నమస్తే.... అన్న మహానేత వైయస్ఆర్ మాటలు ఇప్పటికి ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయని, జోహార్ వైయస్ఆర్. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, మహమ్మద్ సజ్జు, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండి. సలీం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి, ముద్దమల్ల రవి, అయోధ్య గౌడ్, ఎగ్గని శ్రీనివాస్, చిట్యాల శంకర్, ప్రభుదాస్, ఎండి. పర్వేజ్, చంచల శ్రీనివాస్, మేకమల్ల అశోక్, బండి శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహశీల్దార్

**-18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి**

**- జమ్మికుంట తహశీల్దార్ రజని**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



18 ఏండ్ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జమ్మికుంట తహశీల్దార్ రజని సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం జమ్మికుంట మండలంలోని సైదాబాద్, కోరపల్లి, వెంకటేశ్వరపల్లి, తనుగుల గ్రామాలలో జమ్మికుంట తహశీల్దార్ రజని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వచ్చే అక్టోబర్ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు ఓటు హక్కు నమోదు చేసుకుని వారు, వేరే ప్రాంతాలకు మారిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ప్రజాస్వామ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని ఆమె కోరారు. ఓటరు జాబితాలో ఏమైనా తప్పులు దొర్లితే సవరణలు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు బిఎల్ఓ లు అందుబాటులో ఉండాలని వారికి సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదు సరళిని బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ రజని రెడ్డి, గిర్దావర్ సంతోష్, కుమార్, తిరుపతి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల రుద్రంగి మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా రాష్ట్రానికి రైతులకు ఎన్నో సేవలందించిన గొప్ప మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆరోగ్య శ్రీ పథకం, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల కోసం ప్రవేశపెట్టారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు గండి నారాయణ, డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, నాయకులు సామ మోహన్ రెడ్డి, సూర యాదయ్య, ఇప్ప మహేష్, అక్కనపల్లి శ్రీనివాస్, స్వర్గం పరాంధాములు, పూదరి మహిపాల్, దయ్యాల శ్రీనివాస్, కట్కూరి దాసు తదితరులు పాల్గొన్నారు.




# రామన్నపేటలో చట్టాలపై అవగాహన సదస్సు

మల్యాల, ప్రభాత వార్త:



చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల కోర్టు రెండవ అదనపు జడ్జీ మొదటి క్లాస్ మెజిస్ట్రేట్ వినీల్ కుమార్ అన్నారు. శనివారం రామన్నపేట గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ కార్యక్రమం జరిగింది. ప్రజలు చట్టాలపై అవగాహన చెందినప్పుడే కేసుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. చిన్నపాటి విషయాలకు గొడవలు తగదాలు, భార్యాభర్తలు మధ్య గొడవలు, మూఢనమ్మకాలు, గంజాయి, త్రిబుల్ రైడింగ్, జూదం వంటి వాటికి దూరంగా ఉండాలని, పై కేసులకు సంబంధించి చట్ట ప్రకారం తీసుకునే చర్యలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. రామన్నపేటలో క్రైమ్ రేటు తక్కువగా ఉండడం మంచి తరుణమని, గ్రామంలో విద్యావంతులు చట్టాలపై అవగాహన చెంది, గతంలో ఉన్న రాజకీయంలో వీలయ్యే కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎస్ఐ తీగల అశోక్, కుమారస్వామి, సర్పంచ్ గడ్డం జలజ, మల్లారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు, పేద ప్రజలకు అన్నదానం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం జనసేన సైనికులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పవన్ కళ్యాణ్ అభిమాని రమేష్ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జనసేన సైనికులు మాట్లాడుతూ.... పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అత్యధిక సీట్లు గెలిచి పవన్ సిఎం కావాలని ఆ దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం జనసేన సైనికులు ఎల్కపల్లి శివ, లారెన్స్ పవనిజం పారందుల క్రాంతి కుమార్, బైరగోని అరవింద్ గౌడ్, జంపాల పవన్, పోలు సతీష్, దబ్బట శ్రావణ్, చందు, కిరణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేటలో గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్టకు ఏర్పాట్లు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఈ మేరకు ముత్యంపేట నుండి కొండగట్టుకు వెళ్ళే దారిలో గల వరద కాలువ గల సమీపంలో గంగమ్మ తల్లి ఆలయం ఏర్పాటు విగ్రహ ప్రతిష్టాపన నిమిత్తం శనివారం పుణ్యాహవాచనం కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి తెలిపారు.

# దేశానికి దిక్సూచిగా నిలుస్తున్న తెలంగాణ

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిఎంకెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో దేశానికి దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం స్థానిక మేడిపల్లి సెంటర్ నుంచి బిఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీ చేపట్టారు. మహిళలు ఎమ్మెల్యేకు మంగళహారతులతో స్వాగతం పలికారు. 3వ డివిజన్‌లో 5లక్షలతో అంబేద్కర్ భవన అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఏనాడూ రామగుండం అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్‌ల సహకారంతో రామగుండంను అభివృద్ధిలో రాష్ట్రంలో ముందువరుసలో నిలుపుతున్నానని అన్నారు. రామగుండం ప్రజా సేవే పరమావధిగా తాను ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాను అహర్నిషలు పని చేస్తున్నానని అన్నారు. దీన్ని ఓర్వలేక ప్రతి పక్ష పార్టీల నాయకులు తనపై అసత్యపు ఆరోపణలు చేస్తూ, ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అయినప్పటికీ రామగుండం ప్రజలు వాటిని నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. మళ్లీ బిఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి తీసుకు రావాలని, ఈ సారి రామగుండంలో బిఆర్ఎస్ జెండా ఎగురాలని, ఇందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, ఎంవి.రమణారెడ్డి, కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య, బాలరాజ్‌కుమార్, నాయకులు జాహిద్ పాషా, కుమ్మరి శారద, దాసరి ఆనంద్, దేవీ లక్ష్మినర్సయ్య, గోలివాడ చంద్రకళ, కంకరాజు, లింగయ్య, రాజయ్య, నర్సయ్య, మల్లేష్, రాకేష్, సత్తార్ ఖాన్, వీరాలాల్, ఈదునూరి పర్వతాలు, ఈదునూరి శంకర్, భాగ్య తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో 99శాతం బొగ్గు ఉత్పత్తి

**- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం ఎల్వి.సూర్యనారాయణ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో 99శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు జిఎం ఎల్వి.సూర్యనారాయణ తెలిపారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు మాసానికి సంబంధించి లక్ష్యాలలో 6,11,400 టన్నులకు గానను 6,08,124 టన్నులతో 99 శాతంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను, అలాగే ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాలలో 43,75,000 క్యూబిక్ మీటర్లకు గాను 45,37,914 క్యూబిక్ మీట ర్లతో 104శాతంగా సాధిం చినట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని భూగర్భ గనుల కంటే అత్యధికంగా వకీలుపల్లి గని నుంచి 28,400 టన్నులకుగాను 33,667 టన్నులతో 119శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గనిలో పని చేస్తున్న ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏరియాకు కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన చెప్పారు. సమావేశంలో వికెపి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీక్రిష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ పర్సనల్ అధికారి మండలట శ్రీనివాస్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యూ మారేడుపాకలో ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గని రెమెడియేషన్ మేషర్స్ కింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా పెంచికల్‌పేట, న్యూమారేడుపాక, వీర్లపల్లి, అల్లూరు గ్రామాల ప్రజలకు ఆదివారం ఉదయం 9గంటల నుంచి న్యూమారేడుపాక గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎల్వి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. పెంచికల్‌పేట, న్యూమారేడుపాక, వీర్లపల్లి, అల్లూరు గ్రామాలకు చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆర్జీ 2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎమ్మెల్యే రమేష్ బాబును సన్మానించిన మల్యాల నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన నాయకులు శాలువాతో శనివారం సన్మానించారు. సిఎం కెసిఆర్ రమేష్‌బాబును రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ రంగ వ్యవహారాల ప్రధాన సలహాదారుగా నియమించగా, వేములవాడ సంగీత నీలంలో రమేష్‌బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తిపాక దేవయ్య, బుర్రి శంకర్, మల్లేశం, రాజశేఖర్, జనార్ధన్, రవి, వెంకటి, నరేష్, గణేష్, రాజేందర్, గంగాధర్, రాజు, రవీందర్ తదితరులున్నారు.

## వెంటనే సింగరేణి కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలి

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కోల్ ఇండియా మాదిరిగా 11వ వేతన ఒప్పంద 23 నెలల ఏరియర్స్ ఆగస్టు నెల జీతంతో సెప్టెంబర్ 3న చెల్లిస్తున్న విధంగా సింగరేణిలో కార్మికులకు వెంటనే ఏరియర్స్ చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై శనివారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. అత్యధికంగా లాభాలు గడించిన సంస్థగా పేరు ప్రఖ్యాతులు సాధించిన సింగరేణి ఏఏరియర్స్ చెల్లించడానికి ఇప్పటి వరకు స్పష్టమైన వైఖరి ప్రకటించకపోవడం కార్మికులలో అసంతృప్తికి గురి చేస్తుందని, తక్షణమే ఏరియర్స్ చెల్లించేందుకు సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఒక వారం రోజులలోపు ఒకే దఫాలో చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని, కార్మికులు ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు వై.సారంగపాణి, ఫిట్ కార్యదర్శి పెంచాల వెంకట స్వామి, బోడకుంట రాజేశం, ఎల్లావుల కోటయ్య, పోతరవేణి విజయ్‌కుమార్, పింగలి అజయ్ కుమార్, మహాత్మ లింగయ్య, కొత్తూరి సంపత్, బందారి శ్యాంసుందర్, గుండబోయిన భూమయ్య, చెన్నూరి రమేష్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## విద్యుత్ ఆదా, వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రం విడుదల

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




విద్యుత్ ఆదా, వాడకంపై సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం కరపత్రాన్ని విడుదల చేశారు. గాలి వెలుతురు మన ఇంటిలోకి వచ్చే విధంగా ఉదయం వేళల్లో ఇంటి కిటికీలు తెరవాలని, ఇంటి అవసరాలకు నీటిని మితంగా వాడాలని, ఎల్ఈడి ట్యూబ్‌లు, ఎల్ఈడి బల్బులను వాడాలని, ఎర్ర బల్బులు, ఇమ్మెర్సస్ వాటర్ మీటర్లు, మోటార్లు మొదలగు వాటి వాడకం పూర్తిగా నిషేధించాలని, అవసరం లేని చోట్ల లైట్లు, ఫ్యాన్‌లు, టెలివిజన్ మొదలు వాటిని పూర్తి ఆపివేయాలని, అలంకరణ దీపాలు సాధ్యమైనంత వరకు తగ్గించాలని, విద్యుత్, ఇంధన వనరులను ఆదాయ చేసేందుకు, సాధారణంగా ఇండ్లలో విద్యుత్ వినియోగించేటప్పుడు జరుతున్న పొరపార్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎర్తింగ్ సరిగా లేని యెడల్ సెడ్ నిర్మాణంలో వాడిన పైపులకు, బట్టలు ఆరేసేందుకు కట్టిన ఇను పతీగలకు లీకేజీ కరెంట్ సరఫరా జరిగి ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుందని, జాగ్రత్తలు, సూచనలు తెలియజేస్తూ కరపత్రం రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వికెపి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీక్రిష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ పర్సనల్ అధికారి మండలట శ్రీనివాస్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయి నిలిచిన మహానీయుడు వైఎస్సార్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రజల గుండెల్లో చిరస్థాయి నిలిచిన మహానీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రామగుండం కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో వైఎస్సాఆర్ 14వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సాఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలను చేపట్టారని అన్నారు. ఆరోగ్య శ్రీ, 108, రేషన్ కార్డులు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇలా అనేక పథకాలను చేపట్టి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. వైఎస్సాఆర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్, నగునూరి సుమలత రాజు, చుక్కల శ్రీనివాస్, బొమ్మక రాజేష్, బొంతల లచ్చన్న, సుతారి లక్ష్మణ్‌బాబు, తిప్పారపు శ్రీనివాస్, మేకల పోషం, యాద వెంకట రమణ, సింహాచలం, బూర్ల శ్రీనివాస్, కుంట సది, భాస్కర్, పబ్బతి లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి యుగేంధర్, పెంద్యాల మహేష్, గట్ల రమేష్, సొన్నాయిల లింగయ్య, సిరిపురం మహేష్ తదితరులున్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తా**

**- టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్‌పార్టీ చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త: గంగాధర మండల కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పేరుతో టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ చొప్పదండి నియోజక వర్గ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మహిలు మంగళహారతులతో సత్యంకు సుస్వాగతం పలికారు. బొట్టుపెట్టి, మంగళహరతి ఇచ్చి ఆశీర్వదించారు. చొప్పదండి నియోజక వర్గ ప్రజలు ఎందరినో ఆశీర్వదించి గెలిపించారని, తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పురమల్ల మనోహర్, బూర్గు గంగన్న, దూలం వీరేశం, తాళ్ల శ్రీనివాస్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, సుద్దాల రాజశేఖర్ రెడ్డి, ఒడ్నాల యుగేందర్, గంగాధర సుదర్శన్, ముచ్చ



శంకరయ్య, తాళ్ల లక్ష్మణ్,తాళ్ల అంజయ్య, మహేష్, మల్లేశం, సయ్యద్ హుస్సేన్, నాగేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## గుమ్లాపూర్ శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోనిగుమ్లాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ప్రత్యేక చొరవతో పదిలక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్లు సర్పంచ్ అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిని ఎమ్మెల్యే కోరగా పది లక్షల రూపాయలు మంజూరు చేశారు. మరికొద్ది రోజుల్లో అనుమతులు లభిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మండల అనిల్, వెల్మ మలతి రఘుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్ గౌడ్, సంకరి మోహన్, సందవేని తిరుపతి, కనుకం శ్రీనివాస్, దాసరి వెంకటేష్, రెవుల వెంకటస్వామి, కొలపూరిఅజయ్, తదితరులు పాల్గొన్నారు.

## విబిఏల వేతన పెంపుపై ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాబిషేకం

గంగాధర ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో విఏఏలుగా పనిచేస్తున్న మహిలలకు గౌరవ వేతనం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి శనివారం గంగాధర మండల కేంద్రంలో పాలాబిషేకం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు మహిళా సంఘాలు రుణపడి ఉన్నామని తెలిపారు. కాగా ఇదివరకు 3000 రూపాయలు ఇస్తున్న వేతనం పెంపుదలతో 8 వేలకు చేరనుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఏ పవన్‌కుమార్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో వైఎస్ఆర్ వర్ధంతి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాములుగౌడ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ఉమ్మడి రాష్ట్రంలో చేసిన సేవలను స్మరించుకొన్నారు. ఆరోగ్య శ్రీ, 108, 104, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి గోగూరి సతీష్ రెడ్డి, సింగల్‌విండో డైరెక్టర్ తోట మల్లేశం, జిల్లా యూత్ కార్యదర్శి జీలా రాకేష్, నాయకులు తడగొండ తిరుపతి, కొండ రామగౌడ్, నేరెళ్ల రాజేశం,కట్ల విష్ణు, గుర్రం శంకర్ గౌడ్, రాచకొండ లక్ష్మన్, నంది మహేందర్, శంశీ, శంకర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులతో సంక్షేమ పథకాల సమావేశం

గంగాధర ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల అమలుపై చొప్పదండి నియోజకవర్గం స్థాయిలో ఆరు మండలాల ప్రజా ప్రతినిధులతో చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. చొప్పదండి యోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబందించిన ఎంపిపి, జడ్పీటీసీ, ఎఎమ్‌సి, పిఏసిఎస్ చైర్మెన్‌లతో, ఎంపిడిఒ, ఎమ్మార్వోలతో గృహలక్ష్మి, బిసిబందుకి సంబందించిన పలు అంశాలపై సమీక్షచేసి చర్చించారు. అర్హులైన ప్రతి లబ్దిదారులకు బిసబందు, గృహలక్ష్మి అమలు చేస్తామని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువకుని రక్తదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న కాసర్ల శిరీష అనే గర్భవతికి అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్త అవసరమని పేషంట్ కుటుంబ సభ్యులు ఖుషి వాలంటరీ బ్లడ్ బ్యాంక్ గుణశేఖర్‌ను సంప్ర దించగా, వెంటనే స్పందించి, శనివారం బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశారు. గుణ శేఖర్ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్నాడు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన గుణశేఖర్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, వాలంటరీ సభ్యులు, పేషంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## వివాహానికి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నుపల్లి అనుబంధ గ్రామము మల్లన్నపల్లి గ్రామములో ఒక యువతి వివాహానికి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆర్థిక చేయూతనుఅందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈమేరకు భక్తు వజ్రమ్మ నారాయణ కూతురి వివాహానికి ఐదువేల రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పై నియోజకవర్గ ఉపాధ్యక్షులు భక్తు విజయ్‌కుమార్, నాయకులు బండారి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నల్లాల అఖిల్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండలానికి చెందిన నల్లాల అఖిల్ ఎన్ఎస యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఏకతా టిమీద నడిపించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గఇంచార్జీ మేడిపల్లి సత్యం, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, జిల్లా అధ్యక్షులు అనిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హుజురాబాద్ లో బిఆర్ఎస్ ర్యాలీకి తరలివెళ్ళిన ప్రజా ప్రతినిధులు, నేతలు

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వ విప్, హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత శనివారం ప్రప్రథమంగా హుజురాబాద్ కు విచ్చేస్తున్న సందర్భంగా తలపెట్టిన ర్యాలీ వీణవంక మండలం నుండి సుమారు రెండు వేల మంది తరలివెళ్లగా వారితో పాటు ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల కిషన్ రావు తో పాటు సర్పంచులు, ఎంపిటిసిలు హాజరయ్యారు.



# ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో వైయస్ఆర్ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జలగం ప్రవీణ్ మాట్లాడుతూ వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. పేద విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంట్ ద్వారా ఉన్నత చదువులు చదివారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎంతోమంది పేదలకు కార్పోరేట్ వైద్యం అందిందన్నారు. ప్రతిఒక్క కార్యకర్త వైయస్ఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, మోర లక్ష్మీరాజం, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల నరసింగం, మండల నాయకులు, రైతు సెల్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, ఫిషర్‌మెన్ అధ్యక్షులు ఐటికల మహేందర్, మండల బిసి అధ్యక్షులు కావటి మల్లేశం, మండల ఎస్సీ అధ్యక్షులు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేల్పుల సాయి, యూత్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, నాయకులు ప్రతాపరెడ్డి, ఆరెపల్లి బాలు, సోషల్ మీడియా కన్వీనర్ అభినయ్‌గౌడ్, హ్యూన్ అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ఆర్‌కు ఘన నివాళి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. శనివారం ఆది శ్రీనివాస్ నివాసంలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పిల్లి కనకయ్య, చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, ఎర్రం ఆగయ్య, బొజ్జ భారతి, నీలం గురవయ్య, నాగుల రాముగౌడ్, వస్తాది కృష్ణగౌడ్, నాగుల మహేష్, గంటాల ప్రకాష్, ఇందూరి మధు, చిట్ల శ్రీనివాస్, గంగాధర్, కిరణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ను పరిశీలించిన ఆర్‌డివో

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 2,3 తేదిలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయగా శనివారం వీణవంక మండల కేంద్రంలోని 103, 104, 105, 106 బూతులలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ను హుజురాబాద్ ఆర్‌డివో రాజారెడ్డి, మండల తహశీల్దార్ తిరుమల రావు లు పరిశీలించారు.

## ఆడబిడ్డ వివాహానికి ఈటల ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు బొంకూరి రాజయ్య కూతురు లత శనివారం అదే గ్రామంలో వివాహం జరుగగా వివాహానికి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ 5వేల రూపాయలు పంపించగా బిజెపి నేతలైన మోటం వెంకటేష్, డిష్ శ్రీను, మోటం శ్రీనివాస్, బొంకూరి సమ్మయ్య, మండల రాజయ్యలు నూతన వధూవరులను ఆశీర్వదించి ఐదువేల కట్నం కానుకగా అందించారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన గంజి జైపాల్‌రెడ్డి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :
మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏల్పేని సుధాకర్‌రావు మృతిపట్ల సత్యసాయి హోటల్ యజమాని గంజి జైపాల్‌రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రాజకీయాల్లో 25 సంవత్సరాలు తనతో మంచి సంబంధాలు కలిగి ఉన్నాయని, నిస్వార్థ మనిషి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడం చాలా బాధగా ఉందన్నారు. హోటల్స్ అసోసియేషన్ తరపున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బొమ్మల గుడిలో యాగశాల నిత్య అన్నదాన భవన్ కు దర్వాజ ముహూర్తం

జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, శివాలయం బొమ్మలగుడిలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న నిత్యాన్న దాన సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయ ట్రస్టీలైన కొండూరు వారి సహాయ సహకారాలతో మహాలక్ష్మి ఐరన్ అండ్ హార్డ్‌వేర్ యజమానులైన రామడుగు సునీత రవీందర్ సౌజన్యంతో నిర్మించుచున్న యాగశాల అన్న ప్రసాద భవన్ కు దర్వాజ ఎత్తు ముహూర్తం కార్యక్రమం ఆలయ పూజారి అయిన మండల వేణుగోపాల్ శర్మచే పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం వీణవంక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పలు అంశాలపై అధికారులు చదివిన వివిధ గ్రామాల సర్పంచులు ముత్తయ్య, నర్సయ్యలు రోడ్లు, విద్యుత్, విద్య, వైద్యం పై నిలదీశారు. గ్రామాల్లో ఆయుర్వేద శిబిరాలు ఏర్పాటు చేస్తే మాకు సమాచారం ఇవ్వడం లేదని వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, ఎంపిటిసి రజిత, నర్సయ్యలు నిలదీశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ.... ఐలాబాద్ లో ప్రధాన రోడ్ నిర్మించి డ్రైనేజీ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అధికారిని ఆదేశించింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధి కి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో శ్రీనివాస్, తహశీల్దార్ తిరుమల రావుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మేలు

- ఎంపీపీ పడగల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బండి జగన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఈ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ సద్ద శోభ, మహిళా నాయకురాలు సంధ్యారాణి, జాగృతి అధ్యక్షుడు రామగౌడ్, హమీద్, వార్డు మెంబర్లు క్యారమ్ జగత్, లక్ష్మారెడ్డి, పర్శరాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేరెళ్ల అనిల్‌గౌడ్, ఎగుర్ల కనకరాజు, అంకారపు మహేష్, భిక్షపతి, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యాదవ సంఘం కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు

మిరాల భాస్కర్ యాదవ్

తంగళపల్లి, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ రోడ్డులో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఆవరణలో జిల్లా యాదవ సంఘం కార్యాలయ ప్రారంభోత్సవం ఆదివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా యాదవ కుల బాంధవులు భారీగా తరలివచినచ విజయవంతం చేయాలని కోరారు. పార్టీలకతీతంగా యాదవ సంఘం నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి యాదవ సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా, మండల నాయకులు హాజరవుతారని తెలిపారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

పెంబి, ప్రభాతవార్త :
ఖానాపూర్ మండలంలోని చందు నాయక్ తాండా గ్రామస్తుడు లావుడ్య మహేందర్ అను రైతు తన 2 ఎకరాల పత్తిపంటకు తోడు మరో 6 ఎకరాల భూమి కౌలుకు తీసుకుని పంటవేయగా ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువపడడంతో ఒక ఎకరం పత్తిపంట నీట మునిగిపోయిందని, చేసిన 4 లక్షల రూపాయల అప్పు ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం పత్తిచేనులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

# ముదిరాజ్‌లను చిన్నచూపు చూస్తే కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

**- ముదిరాజ్ సంఘం నాయకుల హెచ్చరిక**

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో 65లక్షల మంది ముదిరాజ్ కులస్థులు ఉన్నను అధికార బిఆర్ఎస్ పార్టీ ఒక్కరికి కూడ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని ముదిరాజ్ కులస్థుల పట్ల పూర్తిగా చిన్నచూపు చూసిన కెసిఆర్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన విధంగా బుద్దిచెప్పి గద్దెదించే విధంగా ముదిరాజ్‌లు కృషిచేస్తారని ముదిరాజ్ యువత మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పోతరవేణి క్రాంతికుమార్ పేర్కొన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 15శాతం జనాభా ఉన్న ముదిరాజ్ కులానికి ఒక్క ఎమ్మెల్యే సీటు కూడ కేటాయించకపోవటం విచారకరమని కెసిఆర్ అహంకార దోరణికి రానున్న ఎన్నికల్లో ముదిరాజ్‌లు తగినవిధంగా బుద్దిచెపుతారని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ముదిరాజ్ కులస్థులు వలలు తోపెల్లతోని అదేవిధంగా ముదిరాజ్ ఆడబిడ్డలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ఎండనక వాననక తెలంగాణ సాధన పోరాటంలో ముఖ్యభూమిక పోషించారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో వెన్నుదన్నుగా ఉండి పోరాటం చేసిన ముదిరాజ్ బిడ్డ ఈటల రాజేందర్‌కు ప్రజల్లో మంచిపేరు వస్తుందని ముదిరాజ్ కులంలో ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉంటే అవమానాలకు గురిచేసి అక్రమ కేసులు పెట్టి బిఆర్ఎస్ పార్టీనుండి పంపించివేశారని ఆయన అన్నారు. ముదిరాజ్‌లు బిఆర్ఎస్‌కు ఓట్లువేసి అధికారం అప్పగించటానికే ఉంటారా వారికి అధికారం ఇవ్వరా అని ప్రశ్నించారు. బిసి బందులో ముదిరాజ్‌లకు చోటుకల్పించ లేదని అన్నారు. కే ంద్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు మత్స్య సంపద యోజన కింద ఇస్తున్న పథకంలో చేపపిల్లలు,వ్యాన్లు,బండ్లు వస్తున్నాయని ఆయన అన్నారు. మత్స్యశాఖలో కేవలం ముదిరాజ్‌లు మాత్రమే ఉండరని దీనిలో దళితులు, బెస్తసోదరుల ఉంటారని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే సీట్లల్లో ముదిరాజ్‌లకు చోటు లేదు, బిసి బందులో చోటులేదు మాకు ఒక ప్రత్యేక కార్పోరేషన్ లేదు ముదిరాజ్ కులస్తుల పట్ల ఇంత చిన్నచూపు చూస్తున్న కెసిఆర్‌కు ఎందుకు ఓట్లు వేయాలని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులు అందరు ఏకమైన కెసిఆర్‌ను గద్దెదించే విధంగా కృషిచేస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు గుండా రాజు, ముదిరాజ్ నాయకులు సబ్బని సమ్మయ్య, పోలు శివ, నరెడ్ల కిరణ్, వీరబోయిన రాజేందర్, పోతరవేన నడిపి రాజు, సబ్బని రాజేష్, జెట్టి శంకర్, బండారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

# బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు శనివారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాన్ని రాష్ట్రాన్ని అనేక సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమిలేదన్నారు. కేవలం ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే కాంగ్రెస్ పార్టీ వస్తుందన్నారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్నివిదాలుగా అభివృద్ధి చెందిందన్నారు. తాను ఎమ్మెల్యేగా, జడ్పీచైర్మన్‌గా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సేవచేసానని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో మంథని నుండి దాసరి శ్రావణ్, కాసర్ల సూర్య, జంజర్ల సతీష్, గుమ్నూర్ గ్రామం నుండి దాసరి చంద్రశేఖర్, మైదుపల్లి నుండి కుంట పోశెట్టితో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు మరిచిపోలేనివి

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి**

మంథని - ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి పేదల గుండెల్లో చెరగనిముద్ర వేసుకున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలను ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని ఆయన సేవలు మరిచిపోలేనివని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రైతులకు ఉచిత విద్యుత్‌తో పాటు ఏకకాలంలో రుణమాఫీ, సంక్షేమం ఆరోగ్యం పట్ల అనేక పథకాలు అమలు చేసిన ఘనత రాజశేఖర్‌రెడ్డికే దక్కిందన్నారు. 108, 104, ఫీజు రియంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీలాంటా పథకాలను నేటికి ప్రజల ఆదరణ పొందుతున్నాయని వారు అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయటమే ఆయన ఆశయమన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఆశయసాధనలో ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు ముందుంటాడని తమ నాయకుని అడుగుజాడల్లో తాము నడుచుకుంటామన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి,



సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, మంథని సత్యం, గోటికార్ కిషన్‌ఒడ్నాల శ్రీనివాస్, రాంరాజశేఖర్, అయిలి శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, పేరవేన లింగయ్యయాదవ్, వేల్పుల రాజు, దొరగోర్ల శ్రీనివాస్,బూడిద శంకర్, మంథని శ్రీనివాస్, బండారి ప్రసాద్, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శం

రామగిరి - ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎంపిటిసి కొవ్వుల గణపతి అన్నారు. శనివారం వైఎస్ఆర్ 14వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్య శ్రీ, 18, విద్యార్థులకు ఉచిత విద్య, అందించిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాధారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రవిందర్, రామయ్యపల్లి సర్పంచ్ దేవిని రజిత, కండె పోచం, ఐఎన్‌టియుసి నాయకులు శ్రీనివాస్‌రావు, ఉమాదేవి, బత్తుల రాజశేఖర్, అంజి, జుబేద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎస్‌జిఎఫ్ మండల లెవల్ క్రీడాపోటీలను ఆయన మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని క్రీడాకారుల భవిష్యత్తును విస్మరించిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల చదవుతో పాటు వారి క్రీడా భవిష్యత్తును కూడ తీర్చిదిద్దేవిధంగా చూస్తుందన్నారు. విద్యార్తులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్.మోహన్ ఆకస్మికంగా శనివారం సందర్శించారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి, క్రమశిక్షణ, మంచి నడవడిక, విద్య, మంచి ఫలితాలు మొదలైన అంశాలపై సూచనలు ఇచ్చారు. అలాగే అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, కళాశాల అడ్మిషన్ పెంచడం, రాబోయే పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, ఉత్తమ ఫలితాలు అందించడానికి కృషి చేయాల్సిందిగా సూచనలు ఇచ్చారు. అలాగే అధ్యాపకులకు, కళాశాలకు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.మల్లేష్, అధ్యాపకులున్నారు.

# కౌశిక్ రెడ్డి ఆశీర్వాద సభకు కదిలిన పట్టణాలు, పల్లెలు

**- భారీగా తరలిన జమ్మికుంట పట్టణ మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆశీర్వాద ర్యాలీకి జమ్మికుంట పట్టణంతో పాటు గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు, కార్యకర్తలు, యువత, అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లి ఘన స్వాగతం పలికారు. కౌశిక్ రెడ్డి అభిమానులు జమ్మికుంట నుండి బైక్ ర్యాలీగా వెళ్లి ఆయనపై వారి కున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సంద్భంగా ఆశీర్వాద సభకు తరలివెళ్ళిన నాయకులు మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందనడానికి నిదర్శనం అని అన్నారు. ఈసారి హుజురాబాద్‌లో ఎగిరేది గులాబి జెండానేనని సిఎం కౌశిక్ రెడ్డిపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్యకర్తలందరం సంఘటితంగా కష్టపడి గతంలో ఎన్నడు లేని విధంగా భారీ మెజార్టీ సాధించేందుకు కృషి చేస్తామని గంట పదంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు,



మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరాంశ్యాం, బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కసపర్తి లింగారావు, మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నేని సత్యనారాయణ రావు, తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు, పర్లపల్లి రమేష్, గుల్లి ప్రతాప్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు, జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన పోరుగడ్డ పరకాల

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద రజాకార్ల చేతిలో అమరులైన పరకాల తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు ప్రాథమిక పాఠశాల చందుర్తి ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తుల ఉమ, చిలుక పెంటయ్య పాల్గొని మౌనం పాటించి, అమరవీరులకు పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. ప్రపంచమంతా స్వాతంత్ర దినోత్సవ సంబురాలు జరుపుకుంటూ ఉంటే, తెలంగాణ రాష్ట్రం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతున్న సమయమదని, బానిస బతుకులతో తెలంగాణ ప్రజల రక్తం ఉడికిపోయిందని, తెలంగాణ గ్రామాలలో రజాకార్ల దాష్టీకాలకు అంతు లేకుండా పోయిందని, మహిళల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, దీంతో తెలంగాణ సాయుధ పోరాటం రజాకార్లకు వ్యతిరేకంగా తెర మీదకు వచ్చిందని, ఉద్యమ నేతల పిలుపు మేరకు సెప్టెంబర్ 2వ తేదీన పరకాల తహశీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేయాలని నిర్ణయించుకున్న ఉద్యమ నేతలు ప్రతి గ్రామం నుంచి ప్రజలను పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారని, పోలీసులు వరంగల్ జిల్లాఓల అన్ని సమావేశాలను నిషేధించారని, కానీ సమీప గ్రామాల నుంచి 1500 మందికి పైగా ప్రజలు భారత జెండాను ఎగురవేయడానికి వచ్చారని, పరకాల సమీపంలోని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు పరకాలలోని చాపల బండ వద్దకు చేరుకునేసరికి అక్కడికి వచ్చిన రజాకార్లు విచక్షణారహితంగా కాల్పులు జరిపారని, కత్తులు, బరిసెలతో ఉద్యమాకారులను వెంబడించి ప్రాణాలను తీశారని, నాడు జరిగిన దారుణ మారణ కాండ జలియన్ వాలా బాగ్ ఉధంతాఇన్ని తలపించేలా నాటిదృశ్యాలను ప్రత్యక్షంగా చూసిన పెద్దలు చెప్తారని, తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనకు నిదర్శనంగా పరకాలలో 1947 సెప్టెంబర్ 2 నాడు జరిగిన దారుణ మారణ కాండకు సాక్ష్యంగా నిలుస్తుందని అన్నారు. నాడు నిజాం రాజులను ఎదురొడ్డి నెత్తురు చిందించిన అమరవీరులను స ్మరించుకుంటారని, వారి త్యాగాలను భావి తరాలకు అందించడానికి అమరధామం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, చంద్రకళ, మమత, స్వప్న, భూ జ్యోతి, శైలజ తదితరులున్నారు.

# కులవృత్తిదారుల ఆర్థికాభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

**-ఎంపీపీ చంద్రయ్య గౌడ్**

కోనరావుపేట,ప్రభాతవార్త

కులవృత్తిదారుల ఆర్థికాభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ అన్నారు. శనివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో బీసీ బంధు ద్వారా దూగోడు మిషన్ ఏర్పాటు చేసుకోగా, దానిని ఎంపీపీ చంద్రయ్యగౌడ్ ప్రారంభించారు. ఈ సంరద్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్టాడుతూ కులవృత్తులకు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు బీసీ బంధు పథకం ద్వారా అర్హులైనా వారందరికి వర్తింపజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు ఇచ్చిన హామీలను నేరవెర్చుకున్నారని అన్నారు. అందులో బాగంగా గ్రామానికి చెందిన వెలిశాల కిష్టస్వామికి బీసీ బంధు పథకం అందజేసి, వారి కుటుంబానికి ఆర్థిక చేయూతనందించిన ఘనత కేవలం ఎమ్మెల్యే రమేష్‌బాబుకే దక్కిందన్నారు. కుల వృత్తి చేసుకోని కుటుంబాన్ని సాకేందుకు బీసీ బందు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగాతమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న సాయామే బీసీ బంధు పథకమన్నారు. మిగితా మండలంలోని ఉన్న అర్హులైనా వారందిరికి విడుతల వారిగా బీసీ బంధు పథకం వర్తింప జేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గున్నాల అరుణ,బీఆర్ఎస్ మల్యాల దేవయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాజు,నాయకులు గున్నాల లక్ష్మన్, తాళ్లపల్లి శ్రీకాంత్, పర్శరాములు, బుజ్జయ్య, గోపాల్‌రావు, శేఖర్,రామస్వామిలు పాల్గొన్నారు.



# అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

లోకేశ్వరం, ప్రభాతవార్త :

లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన బెద్ద ముత్యం గత వారం రోజుల నుంచి కనిపించకుండా పోయాడు. అతని ఆచూకీ కొరకు కుటుంబ సభ్యులు చుట్టుపక్క గ్రామాలలో వెతికారు. కానీ ఆచూకీ లభించలేదు. శనివారం రోజున వాడ్తాల గ్రామ శివారులో పల్లె ప్రకృతి వనంలో మధ్యాహ్నం చెట్లకు రంగులు వేస్తుండగా గ్రామ సర్పంచ్ విఠల్‌రెడ్డి ఆ ప్రదేశంలో నుంచి కృళ్లిపోయిన వాసన రావడంతో అక్కడ సమీపంలో ఉన్న చెట్టుకు కుళ్లిపోయిన శవం వేలాడుతూ కనిపించింది. ఆ మృతదేహం అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన కనిపించనిబెద్ద ముత్యంగా గుర్తించారు. వెంటనే ముథోల్, లోకేశ్వరం ఎస్సైలు ఇరువురికి అబ్దుల్లాపూర్ సర్పంచ్‌కు గ్రామస్థులకు సమాచారం అందించారు. ఆ మృతుని భార్య గత 3 సంవత్సరాల క్రితమే అనారోగ్యంతో మరణించింది. వారికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. తండ్రి మరణవార్త విన్న కూతురు కొడుకు బోరున విలపించడం గ్రామస్థులను కంటతడి పెట్టించింది. ఉన్నతండ్రి మృతిచెందడంతో పిల్లలు ఇద్దరు అనాథలయ్యారు.

# గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ముథోల్, ప్రభాతవార్త :

గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ముథోల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ అన్నారు. ముథోల్ మండలంలోని తరోడా తాండకు మొరం రోడ్డుకోసం నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి సిడిపి నిధుల కింద రూ. 2 లక్షలు మంజూరు చేయడంతో పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తరోడా తండాల ఇప్పటికే మళిక వసతుల కోసం లక్షలాది నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. త్వరలో జాతీయ రహదారి నుంచి బీటీ రోడ్డు మంజూకు కృషి చేస్తాన్నారు. రోడ్డు నిధుల మంజూరు కోసం కృషిచేసిన ఎమ్మెల్యేకు తాండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఎసీస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, ఎంపిటిసి బండారి గంగాధర్, మాజీ సర్పంచ్ ఆరిఫ్ ఉద్దీన్, నాయకులు ఎయ్యాఖాస్, చిన్నన్న, మోహన్, గణపతి, లతీఫ్, రాములు, శంకర్, రామారావు, పాల్గొన్నారు.

# రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో గవర్నర్‌ను ఆశ్రయించిన బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ మాస్టర్ ప్లాన్ రద్దుకై బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి 5రోజులు గడిచి, మహేశ్వర్‌రెడ్డి ఆరోగ్యం క్షీణించినా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిర్మల్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా రోడ్డుపై బైఠాయించి శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టే కార్యక్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి, అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ విచక్షణా రహితంగా అక్కడి నాయకులపై కార్యకర్తలపై రైతులపై లాఠీచార్జి చేయడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల తీరును ఖండిస్తూ లాఠీచార్జిలో గాయపడ్డ రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో నేడు బీజేపీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి గవర్నర్‌ను ఆశ్రయించారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిలిసై సౌందర్‌రాజన్‌కి నిర్మల్‌లో అధికార పార్టీ నేతలు అక్రమంగా రూపొందించిన మాస్టర్‌ప్లాన్ గురించి, అధికార పార్టీ ఆదేశాలతో పోలీసులు నిర్వహించిన లాఠీచార్జి గురించి మహేశ్వర్‌రెడ్డి వివరించారు. నిర్మల్ పట్టణం సీఐతో పాటు పలువురు పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తక్షణమే సస్పెండ్ చేసేవిధంగా చర్యలు తీసుకో వాలని గవర్నర్‌ను కోరారు. ఈమేరకు గవర్నర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా చర్యలు ఉంటాయని, చట్టం ముందు అందరూ సమానమే అని, దీనికి సంబంధించిన అధికా రులందరికీ నోటీసులు పంపించడం జరుగు తుందని, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని గవర్నర్ హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, అంజుకుమార్‌రెడ్డి, మలి కార్జున్‌రెడ్డి, వొడిసెల అర్జున్, సాధం అరవింద్, సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసెమ్మ రాజు, గాదె విలాస్, అల్లం భాస్కర్, హరీష్‌రెడ్డి, సరికెల గంగన్న, భూపా ల్‌రెడ్డి, భూపతిరెడ్డి, మార గంగారెడ్డి, నారాయణరెడ్డి, గాయాల పాలైన పలువురు నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

# ధర్మపురి వార్త

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు భారత దేశ రాజకీయ చరిత్రలో డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్ర వేయడం జరిగిందని, ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయమని, ఆరోగ్య శ్రీ ద్వారా నిరుపేదలు కార్పొరేట ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని వారికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. పేద విద్యార్థులకు ఫీజు కట్టలేని వారికి ఫీజు రియంబర్స్‌మెంట్ పేరిట ఉన్నత చదువులు చదవడానికి రూపొందించిన కార్యక్రమం అని, అత్యవసర చికిత్స కోసం 108, ప్రజా శ్రేయస్సు కోసం ఆయన ఎన్నో సేవలు అందించారని, వైఎస్సార్ మరణించడం చాలా బాధాకరమని, ఆయన ఆశయ సాధణకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ కలిసి పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టి ప్రభాకర , చందుర్తి గ్రామ అధ్యక్షుడు దారం చంద్రయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులి సత్యం, రాజూరి బ్రహ్మాచారి, వులిసే అంజయ్య, మోతే బాబు తదితరులున్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ ముఖ్య అథితిగా హజరై మాట్లాడారు. పవన్ కళ్యాణ్ అందిస్తున్న సేవలు అభినందనియమని పేర్కొన్నారు. అనంతరం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తూరి మహేష్, నాయకులు మహేశుని మల్లేశం, గొలపల్లి నరేష్, కొల్లూరి జితేందర్, యామ రమేష్, కొత్తూరి శ్రీనివాస్, పలువురు పవన్‌కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# పోయిన సెల్‌పోన్‌ను సీఈఐఆర్‌తో ట్రేస్‌చేసి బాధితునికి అప్పగింత

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఎవరైనా తమ సెల్‌ఫోన్‌లను పోగొట్టుకున్న, చోరీ అయిన బాధితులు తక్షణమే సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేస్తే పోయిన సెల్‌ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉందని నిర్మల్ జిల్లా ఎస్పీ చల్లా ప్రవీణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకున్న 10 సెల్‌ఫోన్లను వాటి యజమానులకు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు.

# నేడు ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఓటర్ క్యాంపు ఏర్పాటు

**- పోలింగ్ కేంద్రం సందర్శించి ఓటర్ల జాబితాలో తమ పేరు సరిచూసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెయిన్ డేను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటర్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక క్యాంపు నిర్వహించే సమయంలో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 10 గంటల నుండి ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రజలు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ పేర్ల ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వారి పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓల వద్ద ఉన్న జాబితా ఆధారంగా ఓటర్ల వివరాలను సరిచూసుకోని అభ్యంతరాలు, ఆక్షేపణలు, సవరణలు ఉన్నట్లైతే తెలియజేయాలని, అదేవిధంగా అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా గుర్తించచేలా ఫామ్ 6 ద్వారా వారి దరఖాస్తును సమర్పించాలని తెలిపారు.



## ఓసిపిలలో ప్రమాదాల నివారణ, భద్రతపై వీడియో కాన్ఫరెన్స్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ పిఅండ్‌పి జి.వెంకటేశ్వర్ అన్ని ఏరియాల జిఎంలతో ఓసిపిలలో ప్రమాదాల నివారణ, భద్రతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఉపరితల గనులలో జరుగుతున్న ప్రమాదాలకు తగు కారణాలను విశ్లేషించి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన రక్షణ పరమైన చర్యలపై కూలంకషంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆర్జీ 2 నుంచి జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ విజయ్ కుమార్, మెనేజర్ డి.రమేష్, సేఫ్టీ అధికారి భారత్‌కుమార్, ఎంవిటిసి మెనేజర్ శ్రీ రంగారెడ్డి, ఎస్ఇలు రాంరెడ్డి, నర్సిమ్ములు, ఇతర అధికారులు, ఓసిపి 3లో ఓబిఆర్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు సాయి ప్రణవ్, ఆర్‌విఆర్ ప్రతినిధులు తదితరులున్నారు.

## స్పెషల్ క్యాంపెయిన్ డే సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా తీసుకోవాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** స్పెషల్ క్యాంపెయిన్ డే సద్వినియోగం చేసుకోవడంలో ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పిలుపునిచ్చారు.శనివారం రోజున జగిత్యాల రూరల్ మండలం పొలాస,లక్ష్మీపూర్ గ్రామాలలో పోలింగ్ స్టేషన్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించిన జిల్లా కలెక్టర్,బిఎల్వో లకు పలు సూచనలు చేస్తూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మూడు నియోజకవర్గ పరిధిలో 785 పోలింగ్ స్టేషన్లో రెండవ ఓటరు జాబితా స్పెషల్ క్యాంపెయిన్ డే ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ తెలంగాణ వారి ఆదేశాల ప్రకారం పకడ్బంధీగా అమలు చేస్తున్నామని చెప్పారు.గత ఆగస్టు నెలలో 26,27 తేదిలలో స్పెషల్ క్యాంపెయిన్ డే విజయవంతంగా కొనసాగిందని,ఈనెల అంటే సెప్టెంబర్ 1వ తేదినా నిర్వహించుకుని 02వ తేదిలో భాగంగా స్పెషల్ క్యాంపెయిన్ డే క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్స్‌ను పరిశీలన చేయడం జరిగిందని అన్నారు.రెండో ఓటర్ జాబితా బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్స్ ,దగ్గర (ఇఆర్ఓ) జిల్లా ఎన్నికల అధికారి డిఈవో దగ్గర రెండవ ఓటర్ జాబితా అందుబాటులో ఉంచామని ఓటర్స్ తమ పేరు ఓటర్ జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలన్నారు. అర్హులైన 17+ 01 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు దాటిన వారని ఫామ్ 6 ద్వారా బిఎల్వో యాప్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.ఈఆర్వో,ఏఈఆర్ఓ బూత్ లెవెల్ ఆఫీసర్స్ సూపర్వైజర్స్ స్పెషల్ క్యాంపెయిన్ డే క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రెండో ఓటర్ జాబితాలో డబుల్ ఓటర్స్,చనిపోయిన, డూప్లికేట్, ఓటర్స్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఫామ్-7 ద్వారా తొలగిస్తున్నట్లు వివరించారు.ఓటు హక్కు ఉండి కుటుంబ సభ్యులలో ఎవరైనా చనిపోయిన వారు ఉంటే వారి బంధువులు బిఎల్వోలను వెంటనే సంప్రదించాలన్నారు. ఎపిక్ కార్డ్స్, షిఫ్టింగ్, పిడబ్ల్యూడి, మార్కింగ్ ఫోటో సరిగా లేకపోయినా ఫామ్-8 ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.జగిత్యాల జిల్లాలో స్పెషల్ క్యాంపెయిన్ డే ఓటర్స్‌లో స్పందన లభించిందని వివరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో నరసింహమూర్తి,రూరల్ తహశీల్దార్,బిఎల్వో సూపర్వైజర్‌లు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం కల్పిస్తే.. హుజురాబాద్ రూపరేఖలు మార్చి చూపిస్తా

**- ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి**

**- హుజురాబాద్ అభివృద్దే కేసిఆర్ లక్ష్యం.. బోయినపల్లి వినోద్‌కుమార్**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త** కరీంనగర్ జిల్లాలో హుజురాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించామని హుజురాబాద్ సమగ్ర అబివృద్ధికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చం ద్రశేఖర్ రావు చాలినన్ని నిధులు కేటాయించడానికి సిద్దంగా ఉన్నాడని, ఒక్కసారి మీ బిడ్డగా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే హుజురాబాద్ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలను వేడుకున్నారు. రేపు జరగబోయే సాధారణ ఎన్నికలలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి కేసిఆర్ 119మంది అభ్యర్థులకుగాను 105మంది అభ్యర్థుల జాబితాలో మొదటి లిస్టులో హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డి పేరు మొదటి లిస్టులో ఉండడంతో అత్యంత ఉత్సాహంతో శ్రావణమాస శుభముహుర్తం చేసుకుని, అభ్యర్థి కౌశిక్‌రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, రాష్ట్ర టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు హుజురాబాద్‌కు తరలివచ్చారు. మొదటి సారిగా హుజురాబాద్‌కు వచ్చిన బిఆర్ఎస్ నేతలకు నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమాలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలోని 108 గ్రామాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ద్వితీయ శ్రేణి నేతలు ఘనంగా స్వాగతం పలికారు. హుజురాబాద్ ఆర్టిసి డిపో క్రాస్ నుండి స్థానిక అంబేద్కర్ చౌక్ కూడలి వద్దకు వందలాది సైకిల్ మోటార్‌లతో బైక్ ర్యాలీ ఊరేగింపుగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌక్‌కు చేరుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బోయినపల్లి వినోద్‌కుమార్, పాడి కౌశిక్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అత్యంత నమ్మకంతో నన్ను నమ్మి, నాకు బిఆర్ఎస్ టికెట్ ఇచ్చి, మీకు సేవలు చేయమంటూ దూతగా పంపాడని, కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. కరీంనగర్ జిల్లాలో హుజురాబాద్ నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని, ప్రజలకు కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో చేపట్టబోయే సుమారు 500కోట్ల రూపాయలతో చేపట్టబోయే పనులకు ప్రణాళికలు సిద్ధం చేసారని వినోద్‌కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 20 గ్రామాలను దేశంలో ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేస్తే, 19 తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు ఎంపిక కావడం మన అభివృదికి నిదర్శనం అన్నారు. 2001లో ప్రజలకు చెప్పినవన్ని చేసి చూపించామని, మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలు, పెట్టని హామీలు ప్రజల కోసం కేసిఆర్ ప్రభుత్వం అందించిందన్నారు.

**ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కొత్త మండలాల ఏర్పాటు చేస్తా..** హుజురాబాద్ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా మీరు ఆశీర్వదించి గెలిపిస్తే ఐదు మండలాల పరిధిలో మరో మూడు కొత్త మండలాలను ప్రజల పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేస్తానని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి అభ్యర్థిస్తున్నాను. హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, ఎంపిపిలు ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, దొడ్డె మమత, పావని, ముసిపట్ల రేణుక, తడక రాణి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు కొలిపాక నిర్మల, దేశిని స్వప్న, జెడ్పిటిసిలు బక్కారెడ్డి, శ్రీరాం శ్యాం, మాడ సాధవరెడ్డి, లాండిగ కళ్యాణి, అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, మున్సిపాలిటీల కౌన్సిలర్లతో పాటు వేలాదిగా మహిళలు, యువకులు, పార్టీ శ్రేణులు తరలివచ్చారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం తహశీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ జెవి.శ్యాం ప్రసాద్ లాల్ శనివారం ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, సిబ్బందితో కలిసి మాట్లాడారు. ఓటరు నమోదు కార్యక్రమంపై సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు. నిర్దేశిత గడువు లోపు 18 సంవత్సరాలు ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. జీవో నెంబర్ 58, 59 మాట్లాడుతూ 125 చదరపు గజాల్లోపు స్థలాలను ఆక్రమించుకొని ఇండ్లు కట్టుకున్న వారికి ఉచితంగా క్రమబద్ధీకరణ అవుతుందని, 126 నుంచి 250 చదరపు గజాల వరకు ఆక్రమించిన వారు భూమి మార్కెట్ ధరలో 50శాతం ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని, 251 నుంచి 500 చదరపు గజాల వరకు విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకున్న వారు మార్కెట్ ధరలో 75శాతం ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, 500 నుంచి 1000 గజాల వరకు ఉంటే ప్రభుత్వ ధరను వంద శాతం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే కేశనపల్లిలో పోలింగ్ స్టేషన్లను సందర్శించి, ఓటరు నమోదును పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ బడే రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఆర్ఐలు రాజిరెడ్డి, శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ తదితరులున్నారు.

# రికరింగ్ డిపాజిట్ పేరుతో జనాలను మోసం చేస్తున్న వ్యక్తుల అరెస్టు

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాకు చెందిన కర్ణ శ్రీదర్ 2000 ల సంవత్సరంలో ఉజ్వల త్రిఫ్ట్ క్రెడిట్ సొసైటి పేరుతో స్థాపించడాని తెలిపారు. ఆరు నెలల కాలంలోనే బెల్లంపల్లి లక్షెట్టిపేట, వేములవాడ ప్రాంతాలలో సొసైటిలు పెట్టి 1600 మంది ఖాతాలను ప్రారంభించారని అన్నారు. అదిక మొత్తంలో వడ్డీ ఇస్తామని ఖాతారుల నుండి మూడుకోట్ల రూపాయలు డిపాజిట్ ల ద్వారా సేకరించిన రియల్ ఎస్టేట్ చిట్‌ఫండ్స్ లలో పెట్టుబడికి ఉపయోగించుకున్నారని పేర్కొన్నారు. వేములవాడకు చెందిన బుస్స శ్రీనివాస్ ఫిర్యాదు ఆదారంగా దర్యాప్తు చెపట్టి శనివారం





సాయంత్రం వేములవాడ నంది కమాన్ వద్ద నిందితులను అరెస్టు చేశామన్నారు. శ్రీదర్ లక్ష్మణ్‌లపై వేములవాడ పోలీస్‌స్టేషన్‌లో 3 కేసులు మంచిర్యాలలో 5 కేసులు నమోదయ్యాయన్నారు. వారి వద్ద నుండి ఒక కారు సొసైటికి సంబందించిన ఫ్లైట్స్ పాస్‌బుక్స్, అకౌంట్స్ క్లోజింగ్ పార్మ్స్ రిజిస్టర్‌లు, మొబైల్ ఫోన్‌లు సీజ్ చేశామన్నారు. అనుమతులు లేని ఫైనాన్స్ సంస్థలలో మొబైల్ ఫోన్‌లు సీజ్ చేశామన్నారు. అనుమతులు లేని ఫైనాన్స్ సంస్థలలో పెట్టుబడులు పెట్టవద్దన్నారు. ఇలాంటి సంస్థలు ఉంటే పోలీసులకు సమాచారం అందించలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ కరుణాకర్, రూరల్ సిఐ, ఎస్సైలు పాల్గొన్నారు.